# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:357 | శనివారం సెప్టెంబర్ 05, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00



**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..! సంప్రదించండి.. 9494184136





# భారత్ ముందే హెచ్చరించింది.. మేం వింటేగా!



- చైనాపై భారత్ ముందే హెచ్చరించింది
- మోదీ మాట వినలేదు: బెల్జియం ప్రధాని
- చైనా చౌక వస్తువులతో యూరప్‌కు నష్టం
- ఐరోపా పరిశ్రమలు బలహీనపడ్డాయి
- విదేశీ సరఫరాలపై ఆధారపడాల్సి వచ్చింది
- ఇక భారత్ మాట వింటాం: బార్ట్ డె వెవర్
- భారత్ మా జాబితాలో నెం.1
- భారత్ కీలక భాగస్వామి: బెల్జియం
- భారత్‌తో బంధాలు మరింత బలోపేతం
- CII కార్యక్రమంలో బెల్జియం ప్రధాని వ్యాఖ్య

మిగతాది 2లో



## మెలోనీ రికార్డు..

### ప్రధాని మోదీ శుభాకాంక్షలు

రెండో ప్రపంచ యుద్ధానంతరం సుదీర్ఘకాలం పదవిలో ఉన్న ఇటలీ ప్రధానిగా జార్జియా మెలోనీ రికార్డు నెలకొల్పారు. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మెలోనీ నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్నారు. భారత్-ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఆమె స్నేహం కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.

మిగతాది 2లో

## నేపాల్.. ఇంకా ఆచూకీ లేని 275 మంది భారతీయులు



నేపాల్ జలప్రళయంలో 275 మంది భారతీయుల ఆచూకీ ఇంతవరకు తెలియరాలేదని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. నేపాల్‌లో చిక్కుకుపోయిన 166 మందిని అక్కడి సిబ్బంది రక్షించినట్లు తెలిపింది. 1,907 మంది భారతీయులు చైనా నుంచి నేపాల్‌కు సురక్షితంగా చేరుకున్నారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ తెలిపారు. నేపాల్ వరదల్లో మరణించినవారి సంఖ్య 1,295కు చేరగా, సుమారు 5వేల మంది ఆచూకీ లభ్యం కాలేదు.

## ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై పవన్ ఆగ్రహం



మిగతాది 2లో

- గోదావరి కాలుష్యంపై పవన్ ఆగ్రహం
- సగం కాలుష్యం పేపర్ మిల్స్‌దేనని వ్యాఖ్య
- పన్నులు చెల్లించడం లేదని ఆరోపణ
- 12 ఏళ్లుగా పన్నులు చెల్లించలేదని వెల్లడి
- పన్నుల కోసం కోర్టుల్లో కాలయాపన

## నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటన

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులను సీఎం పరిశీలించారు. పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి ప్రాంగణమంతా కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు. భూములిచ్చిన రైతులతో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఆ తర్వాత వికారాబాద్ జిల్లా హకీంపేట చేరుకున్న సీఎం.. విద్యా హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.



## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల



2లో



## తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు కీలక సూచనలు

తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక సూచనలు చేసింది.

2లో

## కేరళంలో అమృతపురి ఆశ్రమాన్ని సందర్శించిన మంత్రి లోకేశ్




కొల్లం: ఏపీ మంత్రి నారా లోకేశ్ (చీఘితీఘ రాశీనివంష్ట) కేరళంలో పర్యటించారు. కొల్లం జిల్లాలోని అమృతపురి ఆశ్రమంతో పాటు అందులోని కాళీ దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. అనంతరం మాతా అమృతానందమయి ఆశీస్సులు పొందారు. అమృత విశ్వవిద్యాపీఠాన్ని సందర్శించి.. క్యాంపస్‌లోని అమృత ఆయుర్వేద కళాశాలను పరిశీలించారు. అమృతపురి ఆశ్రమంలో లోకేశ్ సుమారు మూడు గంటల పాటు గడిపారు.

## వైకాపా నేత జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు



మిగతాది 2లో




# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి శక్తులు ఉడిగాయా? ఉన్నాయా?

క్రమబద్ధంగా జరిగే ఎన్నికలూ, అధిక సంఖ్యలో పాల్గొనే ఓటర్లూ, శాంతియుతంగా ప్రభుత్వాలు మారటాలూ.. ప్రజాస్వామ్యమంటే ఇదే అనుకుంటాం. ఇలా చూస్తే మన ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే ఘనమైందిగా కనిపిస్తుంది. ఏ దేశమూ మనకు సాటిరానిదిగానే అనిపిస్తుంది. దీన్నే అసలుసిసలైన ప్రజాస్వామ్యంగా భావిస్తే అందరికంటే ర్యాంకుల్లో మనమే ముందుంటాం. కానీ వీ--డెమ్ (వెరైటీస్ ఆఫ్ డెమొక్రసీ) ఇనిస్టిట్యూట్ తాజాగా మన ప్రజాస్వామ్యానికి ఇచ్చిన ర్యాంకు చాలా దయనీయంగా ఉంది. 179 దేశాల్లో భారత్‌కు 106వ స్థానం లభించింది. కిందటి ఏడాది 100వ ర్యాంకు ఉంటే అది ఈ ఏడాది 106కు పడిపోయింది. అన్నిరకాల ప్రాథమిక హక్కులను హరించివేసిన 1975 నాటి ఎమర్జన్సీ కాలం తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఇంతటి దుస్థితికి దిగజారటం ఇప్పుడేనని వీ--డెమ్ నివేదిక పేర్కొంది.

ఎన్నికల ద్వారా అధికారాన్ని కైవసం చేసుకునే పార్టీలూ, నేతలూ నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తూ, అసమ్మతిని నయానాభయానా అణచి, వ్యవస్థలన్నిటినీ నిర్వీర్యం చేసి.. తమకు ఎదురులేని రీతిలో వ్యవహారాలను నడపటాన్ని 'ఎలక్టోరల్ అటోక్రసీ'గా వర్ణించటం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. భారత్‌ను ఆ కోవలోకి చేర్చటమే కాదు... తాజా నివేదికలో మన దేశాన్ని పాకిస్థాన్, కజకిస్థాన్ సరసన వీడెమ్ నివేదిక నిలబెట్టింది. న్యాయవ్యవస్థలో జవాబుదారీతనం లోపించటం, ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోవటం, ప్రభుత్వ యంత్రాంగంలో నిష్పాక్షికత గణనీయంగా క్షీణించటం అనేవి ఒక ప్రజాస్వామ్య దేశంగా భారత్ ర్యాంకు పడిపోవటానికి కారణాలుగా వీ--డెమ్ వ్యాఖ్యానించింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు అడ్డంకులూ, పౌరసమాజానికి తన గళం వినిపించటంలో వివిధ రూపాల్లో ఎదురయ్యే ఇబ్బందులూ భారత ప్రజాస్వామ్య నాణ్యతను బాగా దెబ్బతీశాయని కూడా విమర్శించింది. ఎలక్టోరల్ అటోక్రసీ మీదే గాక, 'డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్' అనే పేరు మీద కూడా ఇటీవల కాలంలో చాలా రచనలు వచ్చాయి. ఎలక్టోరల్ అటోక్రసీ అన్నా, డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్ అన్నా అర్థంలో పెద్దగా తేడాలేదు. ప్రజాస్వామ్యం అన్ని విధాలుగా దిగజారి ఆలోచనల్లో ఆచరణలో నియంతృత్వ ధోరణులు పెరుగుతున్నాయని చెప్పటానికే ఆ రెండు పదబంధాలను వాడుతున్నారు.

ప్రజాస్వామ్య క్షీణతా, నియంతృత్వ ధోరణుల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ప్రబలం అవుతుంటే, వాటి తాలూకూ విపరిణామాల వల్ల నష్టపోయేది సాధారణ ప్రజలే. ముఖ్యంగా పెద్దగా ఆస్తిపాస్తులూ లేకుండా వేతనాల మీద ఆధారపడేవారే అందులో ప్రధానంగా ఉంటారు. సంపదలో, ఆదాయంలో వాటా తక్కువగా ఉన్నవాళ్లే గొంతెత్తాల్సి వస్తుంది. అలా ఎత్తే అవకాశాలను తగ్గించటం ప్రజాస్వామ్య దేశాల్లో కూడా ఎక్కువవుతోంది. ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో మత, జాతి విద్వేషాల చుట్టూ ప్రజలను ఊపేసే నాయకులు రంగం మీదకు వస్తారు. వీళ్లందరూ ఎన్నికల్లో మెజారిటీ జనాభిమానం పొందుతారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లోపల నుంచీ బలహీనపరుస్తారు. 2000 సంవత్సరం తర్వాత అన్ని దేశాల్లో ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగాయి. వీటితోపాటే అరచేతిలో వైకుంఠాన్ని చూపిస్తామనే జనాకర్షక నేతల ప్రాబల్యమూ పెరిగింది. భారత్ లాంటి దేశాల్లోనే కాదు... అమెరికాలో సైతం ప్రజాస్వామ్య క్షీణతపై ఆలోచనాపరుల్లో భయం పట్టుకుంది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను బహిరంగంగా తూలనాడటం, ఫలానా విధంగా తీర్పులు ఇవ్వాలని న్యాయస్థానాలను హెచ్చరించటం, చట్టసభలను ఖాతరు చేయకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటం లాంటివి ప్రపంచ దేశాలన్నిటి మీదా ప్రభావం చూపుతున్నాయి. అన్నింటా అమెరికా వైపుచూసే వివిధ దేశాల్లోని పాలకులకు తాము ఆ దారిలో ఇంకా ఎక్కువ వేగంగా అడుగులు వేసేలా అవి ప్రేరణను ఇస్తున్నాయి.

ప్రజాస్వామ్యానికి అన్ని వైపుల నుంచి ఇలా సమస్యలు చుట్టుముడుతున్న నేపథ్యంలో దాని మనుగడపైనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఆర్థికశాస్త్రంలో రెండేళ్ల క్రితం నోబుల్ బహుమతి పొందిన దరాన్ అసెమోగ్లూ ఈ సమస్యలన్నిటినీ విశ్లేషిస్తూ 'ఉదారవాద ప్రజాస్వామ్యానికి ఏమైంది?' అంటూ తాజాగా ఒక సమగ్ర పుస్తకాన్ని ప్రచురించారు. ప్రజాస్వామ్యం నిలబడాలంటే ఏం చేయాలన్నదే ఆయనకు ప్రధానం కాబట్టి ఆ కోణంలోనే కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఆధునిక రాజకీయాల్లో ప్రజాస్వామ్యాన్ని అత్యుత్తమ వ్యవస్థగా, జీవన విధానంగా భావించే వారికి ఆయన ప్రతిపాదనలు ఆలోచనాత్మకంగా ఉంటాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే దాన్ని మళ్లీ సాధారణ ప్రజల జీవితాలను మెరుగుపరచేలా చేయగలగాలి. దాన్నే ఆయన 'వర్కింగ్ క్లాస్ లిబరలిజం'గా వర్ణించారు. అమెరికా, పశ్చిమయూరపు దేశాల్లో రెండో ప్రపంచయుద్ధం ముగిసిన నాటి నుంచి దాదాపు 30 ఏళ్లు ప్రజల జీవనప్రమాణాలు విశేషంగా మెరుగుపడ్డాయి. ఆర్థికరంగాన్నీ, ప్రజల, కార్మికుల బాగోగులనూ మార్కెట్ శక్తులకే వదలివేయకుండా ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకున్నాయి. ప్రజల సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని పాలనకు ముఖ్య కర్తవ్యంగా భావించాయి. ఈ కారణంగానే ప్రజలు ఉదార ప్రజాస్వామ్యంలో నమ్మకాన్ని పెంచుకున్నారు. ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ తమకు అండగా ఉంటుందని భావించారు. 1950ల తర్వాత పరిశ్రమలు పెరిగాయి. ఉద్యోగాలు పెరిగాయి. కార్మికుల జీతాలు పెరిగాయి. మధ్యతరగతి విస్తరించింది. ప్రభుత్వసేవలు మెరుగయ్యాయి. విద్య, ఆరోగ్య రంగాల్లో ఎంతో పురోగతి సాధ్యమైంది. ఆర్థికాభివృద్ధి ఫలితాలు అన్నివర్గాల ప్రజలకూ చేరటం వల్ల 'ఈ వ్యవస్థలో నాకూ స్థానం ఉంది' అన్న భావన ప్రజల్లో బలపడింది.

ఒకప్పుడు స్వేచ్ఛకూ, ప్రజాస్వామ్యానికీ, ఆర్థికాభివృద్ధికీ విజయవంతమైన నమూనాగా లిబరల్ డెమొక్రసీ కనపడింది. ఇప్పుడు దానికి గండిపడింది. ప్రజలతో ఆర్థిక, రాజకీయ సంబంధాన్ని క్రమంగా డెమొక్రసీ కోల్పోయింది. ఇది ఒక్కసారిగా జరగలేదు. 1980ల తర్వాత మొదలై 2000ల తర్వాత తీవ్రమైంది. 'మా ఉద్యోగాలు భద్రంగా లేవు. మా ఆదాయం పెద్దగా పెరగటం లేదు. మా పిల్లల భవిష్యత్తు మాకంటే మెరుగ్గా ఉంటుందన్న నమ్మకం కలగటం లేదు. రాజకీయ నాయకులు మా వినతులను వినటం లేదు. దేశం అభివృద్ధి అవుతోంది. కానీ ఆ ప్రయోజనం మాకు తగినంతగా దక్కటం లేదు' అన్న మాటలు సగటు మనుషుల నుంచి వినిపించటం ఇప్పుడు సాధారణమైంది. 'ప్రతి వ్యక్తికీ తనకు నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉంది'.. లిబరలిజం అంటే అంతకు మించి ఏముంటుంది? అని అనుకుంటే సంక్షోభం అర్థంకాదు. నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉండటం వల్ల జీవన ప్రమాణాలు వాటంతట అవే పెరగవు. స్వేచ్ఛను ఉపయోగించుకుని మెరుగైన జీవితాన్ని ఏర్పరచుకునే పరిస్థితులనూ, అవకాశాలనూ ప్రభుత్వాలు సృష్టించాలి. ఒకప్పుడు లక్షలాది కార్మికుల అవసరం ఉండేది. కార్మికులు కూడా సంఘటితంగా ఉండి డిమాండ్లు సాధించుకునేవారు. ఎక్కువ జీతాల కోసం పోరాడగలిగేవారు. వారికి రాజకీయ ప్రాధాన్యత ఉండేది. ఇప్పుడన్నీ పోయాయి. ఆటోమేషన్ పెరిగింది. ఫ్యాక్టరీలు కనుమరుగయ్యాయి. కార్మిక సంఘాలు బలహీనపడిపోయాయి. 1990ల తర్వాత (పోస్ట్ ఇండస్ట్రియల్) బాగా ఉన్నత చదువులు చదివిన వారికీ, టెక్నాలజీ నిపుణులకూ ప్రాధాన్యం పెరిగింది. ఉద్యోగాలన్నీ ఫైనాన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ రంగాలకు తరలిపోయాయి. సాధారణ చదువులు చదివినవారు వెనుకబడిపోయారు. వేతనాల్లోనూ విపరీత వ్యత్యాసాలు పెరిగాయి. సంప్రదాయ పరిశ్రమలు, రంగాలపై ఆధారపడినవాళ్లు స్థిరత్వాన్ని కోల్పోయారు. అందుకే కొద్ది ఉద్యోగాలను మాత్రమే కల్పించే విధానాలకు పెద్దపీట వేసిన నిపుణుల పట్ల వ్యతిరేకత ప్రబలింది. రాజకీయాల్లోనూ ఉన్నతవర్గాల ప్రాబల్యం పెరిగింది. వీరందరిపై మధ్య, కింది వర్గాల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఉపయోగించుకుని ట్రంప్ లాంటి నేతలు అధికారంలోకి వచ్చారు. ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్న విధానాలపైనా, వాటి సృష్టికర్తపైనా పోరాడుతున్నామంటూ ఉద్రేక ప్రసంగాలు చేసి ఎన్నికల్లో గెలిచారు.

ఐటీ విప్లవం, ఆటోమేషన్ కలిగించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాల నుంచి కృత్రిమమేధ (ఏఐ) కూడా ప్రజలను గట్టెక్కించలేదు. ఏఐని ఎవరికి ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్నారో పరిశీలిస్తే కానీ దాని ప్రభావం అర్థంకాదు. కార్మికులను తొలగించటం, నిరుద్యోగ భయాన్ని మరింత పెంచటం, వీటితో పాటు అసమానతలు మరింత హెచ్చేలా చేయటం... ఏఐ వల్ల జరిగితే సంక్షోభం యథాతథంగా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నమ్మకం మరింతగా సడలిపోతుంది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ తమకు ఏమీ చేయటం లేదన్న భావనను మరింత ఎక్కువ చేస్తుంది. లిబరల్ డెమొక్రసీని కాపాడుకోవాలంటే అది మళ్లీ సాధారణ ప్రజల జీవితాల మెరుగుదలకు తోడ్పడాలి. గౌరవంగా జీవించగల ఉద్యోగాలను కల్పించాలి. ఏమీ చేయలేని అశక్తులుగా ఉద్యోగులను మార్చకూడదు. అభివృద్ధి ఫలాలు (షేర్డ్ ప్రాస్పరిటీ) విస్తృతంగా ప్రజలకు చేరాలి. విధాన నిర్ణయాల్లో కేంద్రీకరణకు స్వస్తిపలకాలి. ఒక్కమాటలో చెప్పుకోవాలంటే ప్రజలకు సామాజిక, ఆర్థిక, ఉద్యోగ భద్రతనూ, నిజమైన రాజకీయ భాగస్వామ్యాన్నీ అందిస్తేనే లిబరల్ డెమొక్రసీ భవిత పదిలంగా ఉంటుంది. అది చేయలేనప్పుడు ప్రజలు ప్రత్యామ్నాయాల వైపు చూస్తారు. లిబరల్ డెమొక్రసీకి అప్పుడు అసలైన ప్రమాదం ముంచుకొస్తుంది.

## వైకాపా నేత జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

మొదటి పేజీ తరువాయి

నల్లజర్ల: తూర్పు గోదావరి జిల్లా రాజానగరం వైకాపా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా (జీునెఝుఎజాబుఅఱ ఞుయిఱ)పై నల్లజర్ల పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ నెల 2న దూబచర్లలో జరిగిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కించపరిచేలా జక్కంపూడి రాజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై దూబచర్లకు చెందిన తెదేపా నాయకుడు బోడిగడ్ల నాగరఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయబాబు తెలిపారు.

## కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం:

"పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి తీసుకునేది లేదని చాలా మంది నేతలకు ఇప్పటికే చెప్పాం. కొండా సురేఖను కూడా పార్టీలోకి తీసుకోం. బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దరఖాస్తు చేసినా ఆయన్ను తీసుకునేది లేదు. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి వస్తామంటే పార్టీ తిరస్కరించింది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయినట్టే. ఆరోపణలు చేసింది కొండా సురేఖ కాదు.. ఆమె కుమార్తె. గతంలో రాజగోపాల్‌రెడ్డితో పాటు చాలా మంది నేతలు నేరుగా పార్టీపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను తప్పుబట్టారు" అని జగదీశ్‌రెడ్డి అన్నారు.

## ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై పవన్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

**తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చాం**

**ఇక ఉపేక్షించం: పవన్**

**పేపర్ మిల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం**

అమరావతి: ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యం వైఖరిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం వద్ద గోదావరి కాలుష్యంలో సగం ఆంధ్రా పేపర్ మిల్స్‌దేనని ఆక్షేపించారు. నదిలోకి కాలుష్యాన్ని విడిచిపెడుతూ పన్నులు మాత్రం ఎగ్గొడుతున్నారన్నారు."ఆంధ్రా పేపర్ మిల్స్.. పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది. పన్నులు చెల్లించమంటే కోర్టులకెళ్లి కాలయాపన చేస్తున్నారు. పన్నులు చెల్లించేందుకు ఇంతటి బాధ్యతారాహిత్యం ఎందుకు? తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చినా స్పందించడం లేదు. నోటీసు పంపి 3 నెలల సమయం ఇచ్చినా కనీస స్పందన లేదు. ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఉపేక్షించం.. కఠిన చర్యలు తీసుకుంటాం" అని పవన్ పేర్కొన్నారు.ంది.

## ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత: ఎమ్మెల్యే



చినగంజాం: ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత ఉంటుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సంతరావూరులో శుక్రవారం వైభవంగా శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్యే అన్నారు. గ్రామానికి చెందిన ముద్దన శివరామ కృష్ణ , రమాదేవి, వారి కుటుంబ సభ్యులు రూ.35 లక్షల విరాళంగా అదించగా, రూ.70 లక్షలు సీఎజీఎఫ్ నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పూర్తికావాలని ఆకాంక్షించారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. తరతరాలుగా గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం ఆనందదాయకమన్నారు. దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణకు ప్రభుత్వం, దాతల సహకారంతో అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సంతరావూరు పీఏసీఎస్ చైర్ పర్సన్ యార్లగడ్డ లక్ష్మీతో పాటు పలువురు దాతలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు.. హరియాణాలో నిందితుడి అరెస్ట్

గుంటూరు: గుంటూరు బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడిగా ఉన్న షేక్ జాన్‌సైదాను పోలీసులు అరెస్ట్ చేశారు. హరియాణా కర్నాల్‌లోని ఓ హోటల్‌లో నిందితుడిని పట్టుకున్నారు.

గుంటూరులో పదోతరగతి చదువుతున్న విద్యార్థినిని షేక్ జాన్‌సైదా మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. బాలిక కిడ్నాప్‌పై ఆమె తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. బాలిక ఆచూకీ కనిపెట్టడంలో పోలీసుల వైఫల్యంపై హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఈ కేసుపై డీజీపీ హరీశ్‌గుప్తా ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయించారు. ఈ క్రమంలో హరియాణాలో నిందితుడి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే జలాశయాల నుంచి నీటిని దిగువకు విడుదల చేయవద్దని సూచించింది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలని పేర్కొంది. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. ఉమ్మడి జలాశయాల్లో తక్కువ నీరు ఉన్నందున పొదుపుగా వాడుకోవాలని సూచించింది.

## భారత్ ముందే హెచ్చరించింది.. మేం వింటేగా!

మొదటి పేజీ తరువాయి

చైనా విషయంలో భారత్ తమను ముందుగానే హెచ్చరించిందని బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ అన్నారు. కానీ, అప్పుడు తాము వినకపోవడం వల్ల ఐరోపా దేశాలు అనేక సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. చౌకగా దొరికే విదేశీ వస్తువుల దిగుమతికి అనుమతించడంతో యూరప్ దేశాలను అవి ముంచెత్తాయని పేర్కొన్నారు. దీంతో ఐరోపా దేశాల్లో పరిశ్రమలు దెబ్బతినడమే కాకుండా విదేశీ సరఫరాదారులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. దిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ కార్యక్రమంలో బార్ట్ డె వెవర్ పాల్గొని మాట్లాడారు.

"గడిచిపోయిన రోజులు ఐరోపాకు ఓ కఠినమైన వాస్తవాన్ని తెలియజేశాయి. చాలా కాలంగా మార్కెట్లలో విదేశీ ఉత్పత్తులను తక్కువ ధరలకే అమ్ముతుంటే చూస్తూ ఉండిపోయింది. దీంతో పారిశ్రామిక పునాది పూర్తిగా బలహీనపడిపోయింది. కొందరు దీనిని అవకాశంగా ఉపయోగించుకొని మేం పూర్తిగా వారిపై ఆధారపడేలా చేశారు (యూరోపియన్ మార్కెట్లలో చైనా వస్తువుల డంపింగ్‌ను పరోక్షంగా ప్రస్తావిస్తూ). కానీ, ఈ విషయాన్ని ఐరోపా కంటే ముందే భారత్ గుర్తించింది. ఇతర దేశాలపై అధారపడొద్దని మోదీ (గావీ చీుతీవఅఁతీు వీశీఱఱ)అప్పుడే మమ్మల్ని హెచ్చరించారు. కానీ మేం వినలేదు. ఇకపై వింటాం' అని బెల్జియం ప్రధాని పేర్కొన్నారు.

మా జాబితాలో భారత్ నెం.1..

భౌగోళిక రాజకీయ అనిశ్చితి సమయంలో బ్రస్సెల్స్ ఇప్పుడు భారత్‌ను ఒక కీలక, విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని బార్ట్ డె వెవర్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాల జాబితాలో భారత్ లేకపోతే వారు ఓ ముఖ్యమైన స్నేహితుడిని కోల్పోతున్నట్లేనని అన్నారు. వాణిజ్య విధానాలను ఆకస్మికంగా మారుస్తూ.. సుంకాలు విధించే దేశాలు విశ్వసనీయమైనవి కావని తెలిపారు. విశ్వాసం ఆధారంగా సంబంధాలు నిర్మించుకోగల భాగస్వాములు బెల్జియంకు ఎంతో అవసరమని తెలిపారు. భారత్‌తో బంధాలను ఆర్థికంగా, రాజకీయంగానే కాకుండా వ్యూహాత్మకంగానూ మరో స్థాయికి తీసుకెళ్లాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మెలోనీ రికార్డు.. ప్రధాని మోదీ శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి

ఇక ముందు కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇరు దేశాల భవిష్యత్తు కోసం ఇటలీతో సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి భారత్ ఎదురుచూస్తోందని పేర్కొన్నారు.

**మెలోనీ రికార్డు..**

జార్జియా మెలోని ప్రభుత్వం ఇటలీ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన రికార్డును నెలకొల్పింది. మెలోనీ 1,413 రోజుల పాటు నిరంతరాయంగా అధికారంలో కొనసాగి.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సుదీర్ఘకాలం పదవిలో ఉన్న ప్రధానిగా నిలిచారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసినప్పటి నుంచి అక్కడి ప్రభుత్వాలు సగటున 14 నెలలు మాత్రమే అధికారంలో ఉన్నాయి. గత 80ఏళ్లలో ఇటలీ 68 ప్రభుత్వాలను చూసింది. అందుకు భిన్నంగా మెలోని ప్రభుత్వం రాజకీయ సంక్షోభాలు లేకుండా 2022 నుంచి నిరంతరాయంగా అధికారంలో కొనసాగుతోంది.

## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి

అమరావతి: 2026 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక చేసింది. ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు ఈ అవార్డులను ఖరారు చేశారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం సత్కరించను

## ఆ సన్నని గొంతే ఆశలు నింపి.. నేపాల్ టన్నెల్ ఆపరేషన్‌లో అద్భుతం!



నేపాల్ విలయంలో గల్లంతైన తమవారు బతికి వస్తారనే ఆశలు సన్నగిల్లుతోన్న వేళ ఓ అద్భుతం జరిగింది. 9 రోజులుగా ఎదురుచూసి.. కొందరి కర్మకాండలు కూడా చేస్తున్న సమయంలో టన్నెల్ నుంచి ఇద్దరు సజీవంగా బయటపడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది . భోటెకోషి నది ఉప్పొంగడంతో 60 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పూర్తిగా దెబ్బతినగా.. పలువురు సిబ్బంది త్రిశూలి 3ఏ టన్నెల్‌లో చిక్కుకుపోయారు. అలా కొట్టుకుపోయిన వారి సంఖ్య 42గా తెలుస్తోంది. తాజాగా సహాయ సిబ్బంది ఇద్దరిని రక్షించడంతో మిగిలిన వారూ ప్రాణాలతో బయటపడతారనే ఆశలు చిగురించాయి. మెకానికల్ ఫోర్‌మెన్ సంజయ్ సాహ్, మెకానికల్ సూపర్‌వైజర్ కబీర్ మహర్జన్‌ను సొరంగంలో 170 మీటర్ల లోతు నుంచి కాపాడినట్లు నేపాల్ ఆర్మీ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ రాజారామ్ బాస్నెట్ వెల్లడించారు.

సహాయక చర్యలను పర్యవేక్షించే అధికారులు, నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మామూలుగా సొరంగం వంటి భూగర్భ ప్రాంతాల్లో కార్మికులు, పర్యాటకులకు సురక్షితమైన ఆక్సిజన్‌తో కూడిన ఎయిర్ ప్యాకెట్స్, ట్రాప్డ్ వాటర్ ఉంటాయి. టన్నెల్ లోపల హానికర వాయువుల కారణంగా ప్రాణాలు కోల్పోకుండా బయటనుంచి పైపులు ద్వారా ఆక్సిజన్ పంపుతుంటారు. మరోవైపు, టన్నెల్ (చీవజూఖశ్రీ ూబఅఅవశ్రీ =వం౨బవ)లో చిక్కుకుపోయిన సందర్భంలో తమను తాము రక్షించుకోవడానికి ఎత్తుగా ఉన్నవైపు వస్తుంటారు. కానీ, నేపాల్ (చీవజూఖశ్రీ) జల ప్రళయంలో రాళ్లు, వరద, బురద పెద్ద ఎత్తున కొట్టుకురావడంతో అవి వారిని కిందికి నెట్టేసి ఉండొచ్చు కూడా.

చిక్కుకున్న వారు ప్రాణాలతో ఉన్నారా..? లేరా..? అనే ఊగిసలాట మధ్య సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బండరాళ్లు, శిథిలాలు తొలగిస్తుండగా.. సమీపానికి వెళ్లేకొద్దీ వారికి లోపల ఉన్నవారి గొంతు సన్నగా వినిపించింది. లోపల దొరికిన నీరు, ఆహారంతో ప్రాణాలు నిలబెట్టుకున్న ఇద్దరు వ్యక్తులు సహాయక సిబ్బందికి కనిపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో వారు సొరంగంలోకి దిగి, ఆ ఇద్దరినీ బయటకు తీసుకొచ్చిన దృశ్యాలను నేపాల్ ఆర్మీ 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది. "ఆశ అందించిన అద్భుత విజయం ఇది" అని పేర్కొంది.

"ఈ రెస్క్యూ ఆపరేషన్ అన్నింటినీ తిరగరాస్తోంది (చీవజూఖశ్రీ ూబఅఅవశ్రీ =వం౨బవ). ఎందుకంటే ఇంతకముందెప్పుడు ఈ స్థాయిలో విద్యుత్ కేంద్రాలు ధ్వంసమై, పలు సొరంగాల్లో సహాయక చర్యలు చేపట్టిన పరిస్థితి లేదు. కార్ల పరిమాణంలో ఉన్న రాళ్లను పగలగొట్టాం. ఇద్దరిని కాపాడటంతో లోపల ఉన్నవారు బతికే ఉండొచ్చనే అనుమానానికి ఇప్పుడు మాకు ఆధారం లభించింది. మేం పడిన శ్రమకు ఫలితం కనిపిస్తోంది" అని ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్న టన్నెల్ రెస్క్యూ ఎక్స్‌పర్ట్ ఆర్నాల్డ్ డిక్స్ జాతీయ మీడియాతో అన్నారు. 2023లో ఉత్తరాఖండ్ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన ఆస్ట్రేలియాకు చెందిన ఈ నిపుణుడు.. భారత్‌కు సుపరిచితులు. ప్రస్తుతం టన్నెళ్ల వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఇది పునర్జన్మ.. ఇది తనకు పునర్జన్మ అని మెకానికల్ ఫోర్‌మెన్ సంజయ్ సాహ్ అన్నారు. ప్రాణాపాయ స్థితిలో హరే కృష్ణ మహామంత్రాన్ని జపిస్తూనే ఉన్నానని చెప్పారు.

# శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**●అమ్మవారిని శ్రీకృష్ణుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు -- 21 రకాల భోగాలు నివేదన**

హనుమకొండ సెప్టెంబర్ 4 (జనసముద్రం)





హిందువుల ముఖ్య పండుగల్లో అత్యంత విశిష్టమైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. సకలజనుల శ్రేయస్సు, లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జన్మాష్టమి సందర్భంగా దేవస్థానంలో విష్ణు పంచాన యాగం నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఉపవాస దీక్షకు సంకల్పం చేసి, శ్రీకృష్ణ నామస్మరణతో యాగ కార్యక్రమాలను తిలకించారు. ఉదయం 4 గంటల నుంచే అమ్మవారికి నిత్యాహ్నిక కార్యక్రమాలు యథావిధిగా నిర్వహించి, కృష్ణజన్మాష్టమి వ్రతాచరణకు అమ్మవారి అనుజ్ఞ తీసుకుని వ్రతాన్ని ప్రారంభించారు. సాయంత్రం 6 గంటలకు సాయంకాల పూజలు పూర్తిచేసిన అనంతరం అమ్మవారిని శ్రీకృష్ణుడి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకరణకు సుమారు గంట సమయం పట్టింది. అనంతరం రాత్రి 8.30 గంటలకు శ్రీకృష్ణ రూపంలో ఉన్న అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి, 21 రకాల భోగాలను నివేదించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు. శుక్రవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి--నీలిమ దంపతులు, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీఎస్ తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలను అందజేశారు అని రామల సునీత కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

# శిరీష కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి పొంగులేటి

**●రూ 5 లక్షల ఆర్థిక సహాయం ఇంటిస్థలం ఇందిరమ్మ ఇల్లు మంజూరు**

**●ఆసుపత్రి నిర్లక్ష్యంపై చర్యలు నిందితులకు కఠిన శిక్ష**

జనసముద్రం న్యూస్.



అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి ఊకె శిరీష కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల హైదరాబాద్ లోని ప్రైమ్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్న శిరీష హత్యకు గురై మృతి చెందిన తరుణంలో
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి చౌటిగూడెం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.
ప్రభుత్వం ప్రకటించిన రూ 5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు అదేవిధంగా ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థలంతో పాటు ఇంటిని మంజూరు చేసి పట్టాను అందించారు. శిరీష మృతి ఘటనలో ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. విచారణలో ఆసుపత్రి నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శిరీషను హత్య చేసిన నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామన్నారు ధైర్యం గా ఉండాలని ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు. బత్తుల అంజి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కండ్లే శ్రావణ్ కుమార్



ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం లో ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ జన్నారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ తీసి తెలంగాణ తల్లికి పూలమాలలు అర్పించిన జాన్సన్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆరు గ్యారెంటీ ల పేరుతో నట్టేట ముంచిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు చేతగాని దద్దమ్మల ఉన్న ప్రభుత్వం ఇన్ని గ్యారంటీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలోని మళ్లీ ఎలా తలెత్తుకొని ఓట్లు అడగడానికి గడపగడపకు వెళతారు అని ఆయన యగ్దేవ చేశారు అమాయక ప్రజలను మోసం చేసిందని ఇదే బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవని యూరియా కోసం కొత్త కొత్త యాప్లను తీసుకువచ్చి రైతులను రోడ్లెక్కించి ఎరువుల కొరత తీసుకువచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకే ఈ ఘనత దక్కుతుందని ఆయన అన్నారు అదేవిధంగా ఇప్పటివరకు మహిళలకు 2500 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తులం బంగారం వృద్ధులకు బీడీ కార్మికులకు 4000.6000లా రూపాయల పెన్షన్ విద్యార్థులకు స్కూటీ దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6000 ఫీజు రియంబర్స్మెంట్ వరి పంటకు 500 రూపాయల బోనస్ ఆటో కార్మికులకు 12000 హామీ విద్య భరోసా కార్డుతో పాటు అన్ని జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం మొహం చాటుకొని ప్రజలలోకి ప్రజాపాలన అంటూ వస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు అన్ని చూస్తూనే ఉన్నారని రాబోయే ఎలక్షన్లలో తిరిగి గద్దెనెక్కేది కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీయేనని మా ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేసినామని ప్రజలు మా పార్టీని గుర్తిస్తున్నారని ఆయన ఈరోజు జన్నారం లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు

# విద్యా పరిపాలనలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు విశిష్ట ప్రతిభా పురస్కారం,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4, 2026:



విద్యా పరిపాలనలో విశిష్ట ప్రతిభా పురస్కారం--2026"కు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఉత్తర్వులు జారీ చేశారు. 2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్య సాధనలో మంచిర్యాల జిల్లా విశిష్ట ప్రతిభ కనబరిచింది. 2025--26లో 43 వేల 72 మంది విద్యార్థులు ఉండగా, 2026--27లో ఈ సంఖ్య 45 వేల 626కు పెరిగి 2 వేల 554 మంది అదనంగా చేరారు. 2024--25తో పోలిస్తే రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు 10.34 శాతం పెరిగింది. జిల్లాలోని 282 ప్రభుత్వ పాఠశాలలలో 10 శాతానికి పైగా అదనపు నమోదు సాధించగా, మందమర్రి, నస్పూర్, జైపూర్, హాజీపూర్, భీమారం మండలాలలో 10 శాతానికి పైగా నమోదు పెరిగింది. అలాగే 2026--27లో 4 వేల 346 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య, విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎం ఐ ఎస్, సి సి ఓ లు, సి ఆర్ పి ల సమన్వయంతో చేపట్టిన కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ, సమష్టి కృషి ఈ విజయానికి దోహదపడింది. సెప్టెంబర్ 5న కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ పురస్కారం మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖతో పాటు మంచిర్యాల జిల్లాకు రాష్ట్రస్థాయిలో లభించిన విశిష్ట గుర్తింపు.

# ఎల్కతుర్తిలో పాస్‌పోర్ట్ మిస్సింగ్.. పోలీసులను ఆశ్రయించిన వ్యక్తి

**●నెల రోజులుగా వెతికినా ఆచూకీ లభించక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 4 (జనసముద్రం)




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గూడెల్లి నవీన్‌కుమార్ (35), తండ్రి గూడెల్లి సంపత్, తన పాస్‌పోర్ట్ పోయి నెల రోజులు కావడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నవీన్‌కుమార్ నెల రోజుల క్రితం ఎల్కతుర్తి మండల కేంద్రానికి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేందుకు వచ్చారు. వస్తువులు కొనుగోలు చేసుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో తన ఎడమవైపు జేబులో పాస్‌పోర్ట్ (నంబర్: =3138851) ఉంచుకున్నారు. ఇంటికి చేరుకున్న అనంతరం జేబులో చూసుకోగా పాస్‌పోర్ట్ కనిపించలేదు. దీంతో వెంటనే తాను ప్రయాణించిన మార్గంలో తిరిగి వెళ్లి వెతికినా పాస్‌పోర్ట్ ఆచూకీ లభించలేదు. నెల రోజులుగా వివిధ ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో చివరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పోయిన పాస్‌పోర్ట్‌ను గుర్తించి, ఆచూకీ లభించేలా తగిన చర్యలు తీసుకోవాలని నవీన్‌కుమార్ పోలీసులను కోరారు.

# వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణ అవతారంలో రుద్రేశ్వర స్వామి**

హనుమకొండ, సెప్టెంబర్ 4: (జనసముద్రం)



చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం రుద్రేశ్వర స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం "కృష్ణం వందే జగద్గురుమ్" అనే భావంతో రుద్రేశ్వర స్వామివారిని శ్రీకృష్ణ అవతారంలో విశేషంగా అలంకరించారు. పురుషసూక్త విధానంతో శ్రీకృష్ణ పరమాత్మను ఆరాధించి పాలు, పెరుగు, వెన్న, పండ్లు, ప్రసాదాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక నీరాజనం నిర్వహించారు. కృష్ణావతారంలో దర్శనమిచ్చిన రుద్రేశ్వర స్వామివారిని రకరకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా పూజించడంతో భక్తులు ఆకర్షితులయ్యారు. కృష్ణాష్టమి వేడుకలు భారతదేశవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటారని ఆలయ అర్చకులు తెలిపారు. పౌరాణిక లీలలు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ వేడుకలు నిలుస్తాయని పేర్కొన్నారు. ఉట్టి కొట్టడం, ఉపవాస దీక్షలు, భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు శ్రీకృష్ణుడు అర్ధరాత్రి జన్మించినట్లు విశ్వసించే నేపథ్యంలో అర్ధరాత్రి పూజలకు కూడా విశిష్టత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. అనిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, మణికంఠ శర్మ అవధాని, ప్రణవ్, ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత తదితరులు పాల్గొని సేవలు అందించారు.

# ఈ. వి. ఎం, గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు,





**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4, 2026:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈ వి ఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (హ×=-2026) -- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:04 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 01.10.2026 అర్హత తేదీగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (హ×=-2026)లో భాగంగా క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల స్వీకరణ కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో 05.09.2026, 06.09.2026 మరియు 12.09.2026 13.09.2026 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడతాయి ఈ సందర్భంగా ఓటర్లు సంబంధిత పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉంచిన ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి పేరు వయస్సు చిరునామా తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే లేదా కొత్తగా పేరు నమోదు తొలగింపు మార్పులు అవసరమైతే నిర్ణీత ఫారం-6 ఫారం-7 అలాగే ఫారం-8 ద్వారా సంబంధిత దీూా/జు=ాలకు క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలు సమర్పించవచ్చు ప్రత్యేక ప్రచార దినాల్లో సంబంధిత దీూాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంటారు. కావున జిల్లాలోని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కోరారు

# ఎల్కతుర్తి తొలి మండల ఎంపీపీ ఎర్రోళ్ల సీతయ్య మృతి

**వివిధ పార్టీల నాయకుల సంతాపం -- శోకసంద్రంలో కోతులనడుమ గ్రామం**

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 4 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల తొలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) ఎర్రోళ్ల సీతయ్య (80) గురువారం తన స్వగ్రామమైన కోతులనడుమలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీతయ్య 1986 నుంచి 1990 మధ్యకాలంలో ఎల్కతుర్తి మండలానికి తొలి ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. హుజూరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కూడా సేవలందించారు. మాజీ ఎమ్మెల్యే వెంకట్రావుకు అనుచరుడిగా ఉంటూ అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ పదవుల్లో కొనసాగారు. కోతులనడుమ గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలో సీతయ్య చేసిన సేవలు మరువలేనివని గ్రామస్థులు పేర్కొన్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు నాయకులు సీతయ్య మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ బూటకపు హామీలు. అమలుకాని 6 గ్యారంటీలపై పోరుబాట ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి శుక్రవారం బాలానగర్లో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు, అమలుకాని 6 గ్యారంటీలకు వ్యతిరేకంగా పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలానగర్ కమాన్ నుంచి దళిత నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా బయలుదేరి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారుఅనంతరం పాదయాత్రగా వినాయక నగర్‌లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.గత



బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులకు ?10 లక్షల దళితబంధు అందించామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ?12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు దళితబంధు పథకాన్ని ఎత్తివేసి దళితులను మోసం చేసిందని విమర్శించారు అంబేద్కర్ అందరివాడు అని ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈ నాడు మనం ఈ పదవులు అనుభవిస్తున్నాం అని. దళిత అభ్యున్నతి కి కృషి చేసిన మహానుభావుడు అని ఆయన సాక్షిగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే మహిళలకు నెలకు ?2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు ?4,000 పెన్షన్, దివ్యాంగులకు నెలకు ?6,000 పెన్షన్, కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాల కింద ఆడబిడ్డలకు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, కళాశాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సుమారు 1,000 రోజుల పాలనలో ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే నిలదీశారు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, దళితబంధు సహా సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దళిత సంఘాల నాయకులు, నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు, 22హా బాధితులు, స్థానిక ప్రజలు, వివిధ కాలనీలు మరియు బస్తీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ ద్వార మంజూరైన ఆర్థిక సహాయాన్ని 84 మంది బాధిత కుటుంబాలకు అందచేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి జవీ=ఖీ ద్వారా మంజూరైన 53,24,150/- యాభై మూడు లక్షల ఇరవై నాలుగు వేల నూట యాభై రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సి.ఎం. ఆర్. ఎఫ్ .చెక్కుల ను 84 మంది బాధిత కుటుంబాలకు తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఎ సి చైర్మన్ గాంధీ పునరుద్ధాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని. పి ఏ సి చైర్మన్ గాంధీ గారు ఈ సందర్భంగా తెలియచేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఉరిటి వెంకట్ రావు డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ఎం డి ఇబ్రహీం, జిల్లా గణేష్ , మారెళ్ళ శ్రీనివాస్,చంద్రమోహన్ సాగర్, అష్రఫ్, భాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి : రాష్ట్ర మంత్రి పొంగులేటి

- **భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొంగులేటి సమావేశం**
- **గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో : మంత్రి పొంగులేటి**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సమీక్షా సమావేశం క్షేత్రస్థాయిలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు ప్రతీ రోజు పకడ్బందీగా చేయాలని,మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల్లో అలసత్వం వహింస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు.



అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత ఖచ్చితంగా ఉండాలని,మేలిమి కలిగిన వాటిని నిర్మాణాలకు ఉపయోగించాలని సంబంధిత నిర్మాణ సిబ్బందికి తెలిపారు.ఎటువంటి అవసరాలు ఉన్న దగ్గర ఉండీ చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు.ఆలయ నిర్మాణాలకు ఏ నిర్ణయాలైన తక్షణమే తీసుకోవాలని,వాటి జాబితా ప్రణాళిక ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల అందించాలన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపి,అనుమతి తీసుకొని వాటిని తక్షణమే మంజూరు చేయిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో : మంత్రి పొంగులేటి

గతంలో పదేళ్ళు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే.. మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు.



రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం బాధాకరమని అన్నారు.

ఎల్ నినో ప్రభావంతో ప్రస్తుతం వరదలు లేకున్నా... భవిష్యత్ లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణం కంటే 20-25 అడుగుల వరకు అధికంగా బ్యాక్ వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో సి డబ్ల్యూ సి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు విన్నవించినా.. వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని .. తెలంగాణలో ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి.. పోలవరం ప్రభావంతో జరిగే వరద ముప్పు తీవ్రతను వివరించి.. పునః పరిశీలించాలని కోరతామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

# గంగారం కేజీబీవీ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం సెప్టెంబర్ 4.**

హిందువుల ముఖ్య పండుగలలో అత్యంత విశిష్టమైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కేజీబీవీ పాఠశాలలో వైభవంగా నిర్వహించారు. సకల జనుల శ్రేయస్సు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీకృష్ణుడి రూపంలో కొందరు పిల్లలను గోపికల రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి 21 రకాల భోగాలను నివేదించారు. శ్రీకృష్ణ పరమాత్మను ఆరాధించి పాలు పెరుగు వెన్న ప్రసాదాలను సమర్పించారు. అనంతరం సాయంత్రం ఉట్టికొట్టే మిఠాయిలు పంచుకొనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఓ సుజాత మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా ముఖ్యంగా



గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. పౌరాణిక లీలలు సామాజిక ఐక్యతకు ప్రత్యేకగా ఈ వేడుకలు నిలుస్తాయని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు శ్రీకృష్ణుడు అర్ధరాత్రి జన్మించినట్లు విశ్వసించే నేపథ్యంలో అర్ధరాత్రి పూజలకు కూడా విశిష్టత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు పద్మా .దేవి..శ్రీజ. విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గోదావరి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4:**

జైపూర్ మండలం శెట్పల్లి, గోదావరి నది నుండి భీమారం మండలంలోని ఆరెపల్లి గ్రామానికి గోదావరి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నూ02జుఖీ2254,ూ229713, నెంబర్ గల రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్టు భీమారం ఎస్సై ఏ. రాజేందర్, తెలిపారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, తెలిపిన వివరాల ప్రకారం జైపూర్ మండలం శెట్పల్లి, గ్రామానికి చెందిన కుమ్మరి కిరణ్, తలారి హరీష్, అనే ఇద్దరు వ్యక్తులు గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను తోడి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని, భీమారం పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా



గురువారం రోజు రాత్రి 10 గంటలకు కుందారం అటవీ ప్రాంతం గుండా భీమారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలోకి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని విచారణలో తెలియజేశారని, అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించడం, సహజ వనరులను దుర్వినియోగం చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# షార్ట్ సర్క్యూట్ తో కిరాణా షాప్ దగ్ధం

- **బాధితులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 04: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి చెందిన 5వ వార్డ్ మెంబర్ గుర్రం సురేష్ అన్న పూర్ణచందర్ పరిసర గ్రామం తిర్మలగిరిలో నడుపుతున్న కిరాణా షాపు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది.శుక్రవారం దేవరకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ ఘటనా స్థలానికి చేరుకొని దగ్ధమైన షాపును పరిశీలించి,వివరాలు తెలుసుకొని బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్



తో షాపులోని సామాగ్రి పూర్తిగా కాలిపోయి 2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిల్యా నాయక్,కిషన్ నాయక్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు,మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను,డిండి ఉప సర్పంచ్ కౌసర్ రషీద్,వార్డ్ మెంబర్లు సభావత్ జానకి జైపాల్ నాయక్,మూడవత్ భాస్కర్,సీనియర్ నాయకులు



బల్ముల తిరుపతయ్య,పున్న లింగమయ్య,కడారి వెంకటయ్య,బొగ్గులదోన మాజీ సర్పంచ్ తండు కవిత చంద్రయ్య,కాసుల ఐలేష్ చారి, జంతుక రేణయ్య,చంద్రయ్య గౌడ్,బిక్కుమాండ్ల వినోద్,రామచంద్రం,దేవేందర్,తవకలాపూర్ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య,గోరటి జైపాల్,మద్దెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి : బీఆర్ఎస్ మహిళ నాయకులు .

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 4.**

అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేసిందని, ఆడపడుచులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తమ ఉసురు కచ్చితంగా తగులుతుందని బీఆర్ఎస్ మహిళా



నాయకులు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు పినపాక మండలాధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మహిళలు నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ 1000 రోజుల ప్రజా పాలనపై ,ఇస్తానన్న హామీలపై మహిళలు కదం తొక్కారు.ఎన్నికల సమయంలో ఇస్తామన్న మోసపూరిత హామీలు,ఆరు గ్యారంటీలు,420 హామీలు,తులం బంగారం,మహిళలకు రూ.2500,దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్,వృద్ధులకు రూ.4 వేలు,తక్కువ వడ్డీకి డ్వాక్రా రుణాలు ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు తాటి సుచిత్ర,సారమ్మ,కోర్సా రమణ,వార్డ్ మెంబెర్ ఎట్టి రమణ,వినోద,నాయకులు పోలిశెట్టి సత్తిబాబు,దొడ్డా శ్రీనివాస్ రెడ్డి,గుమ్మడి గాంధి,చర్పా శ్రీను,వాసు బాబు,ముస్లీం మైనారిటీ అధ్యక్షుడు షేక్ జహంగీర్,ముక్కు నాసి రెడ్డి,కాశి రెడ్డి,ముక్కు వెంకటేశ్వర రెడ్డి,బత్తుల వెంకటేశ్వర రెడ్డి తదితరులు

# తీదేడు ఫీడర్‌లో లో-వోల్టేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- **విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు బీజేపీ నేత ధరణిపతి రమణారావు వినతి**

**చింతపల్లి, సెప్టెంబర్ 4 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలం తీదేడు సబ్‌స్టేషన్ పరిధిలోని తీదేడు ఫీడర్‌లో గత రెండు మూడు రోజులుగా కొనసాగుతున్న తీవ్రమైన లో-వోల్టేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మాజీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. త్రీఫేజ్ విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోవడం, ట్రిప్పింగ్ కారణంగా వ్యవసాయ మోటార్లు సక్రమంగా



పనిచేయకపోవడం, తక్కువ వోల్టేజీతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని వివరించారు.గతంలో వేరే ఫీడర్ పరిధిలో ఉన్న ఉప్పరపల్లి, కే. గౌరారం గ్రామాలను తీదేడు



ఫీడర్‌కు అనుసంధానం చేయడం వల్ల విద్యుత్ లోడ్ పెరిగి సమస్య తీవ్రమైందని పేర్కొంటూ, ఫీడర్‌పై ఉన్న అధిక లోడ్‌ను తగ్గించడం, అవసరమైతే ఫీడర్ విభజన లేదా అదనపు ఫీడర్ ఏర్పాటు చేసి స్థిరమైన వోల్టేజీతో విద్యుత్ సరఫరా అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ధరణిపతి రమణారావు విజ్ఞప్తి చేశారు.

# లింకేజీ రుణాల మంజూరులో 'చేతివాటం' ఆరోపణలు...!

- ఎస్‌బీఐ బ్యాంకు మిత్రపై గ్రూపు సభ్యుల ఆగ్రహం...?
- లబ్ధిదారుల ఆరోపణలు.. విచారణకు డిమాండ్..?

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 4.**







పినపాక మండలం, బయ్యారం స్టేట్ బ్యాంక్‌లో లింకేజీ రుణాల మంజూరు ప్రక్రియపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బ్యాంకులో పనిచేస్తున్న బ్యాంకు మిత్ర రుణాల మంజూరులో చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలువురు స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులు, లింకేజీ రుణాల లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రుణాల కోసం బ్యాంకును ఆశ్రయిస్తున్న గ్రూపు సభ్యుల నుంచి అనవసరమైన జాప్యం చేస్తున్నారని, కొందరి పనులు మాత్రం త్వరగా పూర్తవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా లంచం ఇవ్వనిదే రుణాలకు సంబంధించిన పనులు ముందుకు సాగడం లేదని లబ్ధిదారులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

రుణం కోసం అవసరమైన ప్రక్రియ పూర్తి చేసుకున్నప్పటికీ తమను బ్యాంకు చుట్టూ తిప్పుతున్నారని కొందరు గ్రూపు సభ్యులు వాపోతున్నారు. పేద, మధ్యతరగతి మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం, బ్యాంకులు అందిస్తున్న లింకేజీ రుణాలు కొందరి వ్యవహార శైలితో ఇబ్బందులకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా, బ్యాంకు మిత్రకు వెలుగు ఏపీఎం అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా గ్రూపు సభ్యుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని లబ్ధిదారులు కోరుతున్నారు. లింకేజీ రుణాల మంజూరులో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా విచారణ చేపట్టాలని గ్రూపు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. రుణాల మంజూరులో చేతివాటం, లంచాల వ్యవహారం నిజమేనా? ఎవరి ప్రమేయం ఉంది? లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.

అధికారులు బ్యాంకు రికార్డులు, రుణ దరఖాస్తులు, మంజూరు వివరాలు, లబ్ధిదారుల వాంగ్మూలాలను పరిశీలిస్తే అసలు విషయం బయటపడుతుందని గ్రూపు సభ్యులు పేర్కొంటున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరాధార ఆరోపణలైతే వాటిని కూడా స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు.

పేద మహిళా సంఘాలకు అందాల్సిన రుణాల విషయంలో అక్రమాలకు, లంచాలకు ఆస్కారం లేకుండా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇసుక కొరతతో గృహ నిర్మాణదారుల కష్టాలు...?

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 4.**





పినపాక మండలంలో ఇసుక వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ నిర్మాణ పనులకు ఇసుక లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, ఇంకుడు గుంతల నిర్మాణానికి, పేదవాడు ఆత్మగౌరవానికి కట్టుకునే మరుగుదొడ్లకు కూడా ఇసుక సమస్యగా మారింది .గతంలో సుమారు రూ.300 నుండి రూ.600కు లభించే ఇసుక ట్రాక్టర్ ప్రస్తుతం రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పదుల సంఖ్యలో సీసీ కెమెరాలు కూడా పనిచేస్తూ పోలీస్ కంట్రోల్ రూమ్ లో కూడా నిరంతరం కమాండ్ చేస్తూ ఉన్నాయి. అయినా ఆ సీసీ కెమెరాలు ఆ నాలుగు ట్రాక్టర్లు ఎందుకు పడటం లేదు. అనధికారికంగా, రహస్యంగా ఇసుక తరలింపులకు కొందరు అధికారులు సహకరిస్తున్నారా? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఇసుక తరలింపులకు సంబంధించి నాలుగు ట్రాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇసుక ధరలు ఒక్కసారిగా పెరగడానికి కారణాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల వ్యవహారశైలితో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇసుక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో మన ఊరు మన ఇసుక వాహనానికి అప్పడి జిల్లా కలెక్టర్ మీసేవ ద్వారా ఇసుక రిజిస్టర్ చేసుకోవాలని చాలా చక్కని ప్రయత్నం చేశారు. ఇప్పుడు ప్రజలకు చాలా చేరువగా ఉండే కలెక్టర్, జిల్లా ఎస్పీ కూడా ఈ సమస్యపై స్పందించి మన ఊరు మన ఇసుక స్కీములు కొనసాగిస్తే పేద ప్రజలకు మంచి జరిగే అవకాశం ఉంది. కనీసం గ్రామపంచాయతీలలో బురద అయిన అక్కడ ఆ బురద తగ్గించడానికి ఇసుక కొంత అవసరం అయ్యే పరిస్థితి ఉంది. అక్కడ కూడా ఇప్పుడు ఇసుకతోలే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితులు ఎదురవుతే ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వానికి చాలా చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది. ఈ మాఫియా కు సహకరిస్తున్న అధికారులను, ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరికేలా లేదని ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణదారుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదినం సందర్భంగా శ్రీ వాల్మీకి ఆవాసంలో అన్నదానం, పండ్ల పంపిణీ

**జనసముద్రం జగిత్యాల జిల్లా:**





తెలంగాణ శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గౌరవ శ్రీ ఎల్. రమణ గారి 65వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాలలోని శ్రీ వాల్మీకి ఆవాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీ వాల్మీకి ఆవాసంలో ఉంటున్న చిన్నారుల మధ్య ఎమ్మెల్సీ ఎల్. రమణ గారి జన్మదిన వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆవాసంలోని చిన్నారులకు ఒక రోజు భోజన నిర్వహణ ఖర్చులను జగిత్యాల వెలమ సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు విరాళంగా అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సేవా కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీష్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావుతో పాటు పార్టీ నాయకులు నవ్వుతు రవీందర్, పులి మల్లేశం గౌడ్, చెన్న రాము, వెన్నమనేని కృష్ణారావు, వావిలాల నాగరాజు, ఆడెపు సత్యం, పెండం గంగాధర్, సింహరాజు శ్రీధర్, గాజుల శ్రీనివాస్, పార్టీ శ్రేణులు, ఆవాసం ప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులకు శ్రీ వాల్మీకి ఆవాస ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గోపాలరావు పేట గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు .

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 4 .**



పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలోని ప్రజలు ముఖ్యంగా యువతీ యువకులు, చిన్నారులు ఈ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక రామాలయం, ముత్యాలమ్మ ఆలయాల్లో , గ్రామంలోని వీధుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు ఎంతో ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు . చిన్నపిల్లలు శ్రీకృష్ణుడు,రాధ వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, గ్రామంలో సుఖశాంతులు, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని శ్రీకృష్ణుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి వాతావరణంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం , పండుగ శోభ సంతరించుకుంది.గ్రామస్థులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుర్మేడ్ ఆంజనేయస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ స్థాపన దినోత్సవం ఘనంగా నిర్వహణ

**చింతపల్లి, సెప్టెంబర్ 4 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**



చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ 61వ స్థాపన దినోత్సవాన్ని మాల్ మర్రిగూడ ప్రఖండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమాజ ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణ మరియు సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గోరక్ష ప్రముఖ్ గుర్రం వెంకటరమణ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ స్థాపన దివస్ ఆవశ్యకతను వివరించారు. హిందూ సంస్కృతి, గోరక్షణ, ధార్మిక చైతన్యం మరియు సమాజ సేవలో విహెచ్‌పీ చేస్తున్న సేవలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాతృశక్తి సత్సంగ ప్రముఖులు, ప్రఖండ కార్యకర్తలు, గ్రామ భక్తులు, యువకులు పాల్గొని "జై శ్రీరామ్" నినాదాలతో స్థాపన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వ

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5**



కూకట్పల్లి లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్పల్లి కమలప్రసన్న నగర్ కాలనీ లోని ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిధిగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులందరితో కలిసి అభిషేకాలు అర్చనలతో హరే రామ హరే కృష్ణ సంకీర్తనలతో స్వామి వారిని ప్రార్థించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యశోదా శ్రీకృష్ణుని ఆశీర్వాదం ఎల్లవేళలా మనందరిపైన ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియచేసారు. కృష్ణాష్టమి పండుగను అత్యంత సుందరంగా మరియు ఘనంగా నిర్వహించిన కూకట్పల్లి ఇస్కాన్ ఆలయ పెద్దలకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, నాగేష్ గౌడ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోదావరి నది నీ పరిశుభ్రంగా ఉంచుదాం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4:**




మంచిర్యాల గోదావరి నది తీరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీ సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు పిలుపునిచ్చారు, శుక్రవారం రోజున మంచిర్యాల గోదావరి నది వద్ద పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా శ్రీ సూర్యనారాయణ సేవా సమితి అధ్యక్షుడు కుర్మాచలం మనోజ్ కుమార్, మాట్లాడుతూ హిందువులకు గోదావరి నది ఎంతో పవిత్రమైన ప్రదేశం అని, దానిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గోదావరి నది లో ప్లాస్టిక్ బాటిల్స్, కాళీ సీసాలు, మేకలు, కోళ్ల వ్యర్థాలను నదీ పరివాహక ప్రాంతాలలో పడవేయవద్దని, స్వచ్ఛ గోదావరి కోసం అందరూ కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

## సాయినాధుని దివ్య సన్నిధిలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చింతపల్లి, సెప్టెంబర్ 4 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**


చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయినాధుని దివ్య సన్నిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోమాతకు శ్రీమంత మహోత్సవం, లక్ష గాజాల పూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, అనంతరం సాయికృష్ణ గోకులంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. బాలకృష్ణుని ప్రత్యేక అలంకరణ, గోపుల నృత్యాలు, భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ మహోత్సవంలో చింతపల్లి మండలం మరియు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సాయినాధుని, బాలకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.


## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

---కనువిందు చేసిన చిన్నారి కృష్ణులు

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్4:**

**(కోహెడ ప్రసాద్ రావు )**





శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగాను వైభవంగాను జరిగాయి. సిద్దిపేట జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు చిన్ని కృష్ణుని వేషాలతో ఆకట్టు కున్నారు.మండల కేంద్రమైన కోహెడలో కృష్ణాష్టమి వేడుకల్ని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీకృష్ణుని విగ్రహానికి అభిషేకము శ్రీకృష్ణా అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు ఘనంగాను వైభవంగాను జరిగాయి. పలు ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. గోపిక, శ్రీకృష్ణ వేషాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఇండ్లల్లో సహితం తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలు వేయించి మురిసిపోయారు. అలాగే మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు పలుమారు సంపత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ట్రాక్టర్లో పెట్టి పురవీధుల గుండా ఊరేగింపు ఘనంగాను, వైభవంగాను నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ ముఖ్య కూడలి వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక తో కూడిన పండుగ వాతావరణం నెలకొన్నది.

# 1000 రోజుల మోసం అంటూ బిఆర్ఎస్ వంటావార్పు

**హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు**

**పాల్గొన్న బోయిని పల్లి వినోద్ కుమార్ ఒడితల సతీష్ కుమార్**

**జనసముద్రం న్యూస్ కోహెడ, సెప్టెంబర్ 4: ( కోహెడ ప్రసాదరావు)**






ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం1000 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిళ్ల స్టేజి వద్ద శుక్రవారం రైతు సదస్సు, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు రైతులపై ప్రేమ ఒలకబోసిన కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా రోజుకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.

రైతుబంధు, రైతుభరోసా, రుణమాఫీ, పంటలకు మద్దతు ధర, సాగునీరు, ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాల వంటి అంశాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు.

"ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావచ్చు.. కానీ ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలన సాగించలేరు" అని బోయినపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ,మహిళలకు నెలకు ?2,500, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు తులం బంగారం, కేసీఆర్ కిట్, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ఏమి చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

"ఎన్నికల ముందు హామీల వర్షం.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాటల మాయాజాలం. ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన?" అని ప్రశ్నించారు.

రైతుల విషయంలోనూ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే.. రుణమాఫీ, రైతుభరోసా, సాగునీరు, ఎరువులు, విత్తనాల విషయంలో స్పష్టత లేకుండా ప్రభుత్వం రైతులను అయోమయానికి గురిచేస్తోందని మండిపడ్డారు.

గౌరవెల్లి ప్రాజెక్టు దాదాపు 99 శాతం పనులు పూర్తయినప్పటికీ, మిగిలిన పనులను పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సతీష్ కుమార్ ఆరోపించారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

"రైతు సంక్షేమం అంటే సభల్లో ప్రసంగాలు చేయడం కాదు.. రైతు పొలానికి నీరు, పంటకు ధర, రైతు చేతికి పెట్టుబడి అందించడం. రైతు కష్టాన్ని అర్థం చేసుకోని ప్రభుత్వం ఎంతకాలం అధికారంలో ఉన్నా ప్రజల ఆగ్రహం నుంచి తప్పించుకోలేదు" అని సతీష్ కుమార్ అన్నారు.

ప్రజల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ ప్రజల తరపున మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడుతుందని నాయకులు హెచ్చరించారు. రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

"ఇది కేవలం వంటావార్పు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల నిరసనకు నాంది. ఇది రైతుల సమరభేరి. హామీలు అమలు చేసే వరకు, రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు" అని వొడితల సతీష్ కుమార్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ టౌన్‌తో పాటు ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్, చిగురుమామిడి, కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 :**





శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ఎంతో ఘనంగా తాళ్లపల్లి గ్రామంలో మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండల రవి తన బృందంతో కలిసి కారంపూడి, ముటుకూరు, మాచర్ల, తాళ్లపల్లి గ్రామస్తుల సమక్షంలో కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ఎంతో సంతోషంగా జరుపుకోవడం ఇది ఒక విశేషం అలాగే మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవి రవి పై ఉన్న గౌరవంతో నాలుగు గ్రామాల ప్రజలు అందరూ కలిసి ముందుగా తాళ్లపల్లి గ్రామంలోని సీతారామ లక్ష్మణ ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి తదనంతరం ఆలయ మండపంలో నిర్వహించిన శ్రీకృష్ణ లీలలు ఆయన బోధలు గుర్తు చేసుకుంటూ ఈ లోకానికి ఆయన నేర్పిన ధర్మం ధర్మం కోసం ఆయన నడిపిన మార్గం గుర్తు చేసుకుంటూ జై శ్రీ కృష్ణ జై జై శ్రీ కృష్ణ అంటూ ఆయన నామస్మరణ చేస్తూ భక్తితో పరవశించి పోయారు. తదనంతరం మండవరేజ్ మాట్లాడుతూ ధర్మసంస్థాపనార్థాయే సంభవామి యుగే యుగే అనే మాటలు గుర్తు చేస్తూ భగవద్గీతను తెలియజేసిన మాధవుడిని స్మరిస్తూ ధర్మం ఎప్పుడు నశిస్తుందో అప్పుడు అధర్మాన్ని ఓడించడానికి ఆయన మరల ఈ భూమిపై అవతరించి తిరిగి ధర్మం స్థాపిస్తాడని ఆయన తెలియజేశారు. అలాగే తాళ్లపల్లి చుట్టుపక్కల గ్రామాలలో పని చేస్తున్నటువంటి అంగనవాడి టీచర్లను, ఆశా వర్కర్లను, పారిశుద్ధ్య కార్మికులను అభినందిస్తూ వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గ్రామ ప్రజలందరికీ తెలియజేస్తూ సమాజం కోసం వారు చేస్తున్న త్యాగం గుర్తిస్తూ వారందరికీ ఘనంగా బహుమతులను అందజేశారు. అలాగే ప్రతి ఒక్కరిని శాలువాతో సత్కరించి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ పండుగ వాతావరణాన్ని ఎలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గ్రామస్తుల మనసును కదిలించింది. తదనంతరం గ్రామ ఆచారం ప్రకారం గ్రామం నడిబొడ్డున ఉట్టి కొట్టే కార్యక్రమం గ్రామస్తులందరి సమక్షంలో అంబరాన్నంటే సంబరంల జరిపించారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత అందరూ కలిసి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సిద్ధం చేసిన విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో మండవ రవి, జింకల నాగేశ్వరరావు, యర్రగొర్ల సాంబశివరావు, యర్రగొర్ల కృష్ణాంజనేయులు బీసీవై పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో మతసామరస్యాన్ని కాపాడాలి, జైపూర్ ఎ.సి.పి, ఆరే వెంకటేశ్వర్లు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04,2026:**





సెప్టెంబర్ 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జైపూర్ ఎ సి పి. ఆరే. వెంకటేశ్వర్లు, కోరారు శుక్రవారం రోజున చెన్నూర్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల శుక్రవారం రోజున మార్వాడి భవన్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు, శాంతి కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా జైపూర్ ఏసిపి ఆరే వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను, పాటిస్తూ గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల ఏర్పాటు కు ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, డీజేలు, సౌండ్ సిస్టం లు, వినియోగానికి సంబంధించి అమల్లో ఉన్న నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ఉత్సవాల సందర్భంగా మతసామరస్యానికి, ఎలాంటి భంగం కలగకుండా అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో, వ్యవహరిస్తూ, పోలీసులకు సహకరించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన వాటిని స్వయంగా పరిష్కరించుకునే ప్రయత్నం చేయకుండా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని, పోలీసుల సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని, వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శాంతియాత్రలో శాంతి భద్రతల పరిరక్షణకు యువత, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని, నిబంధనల ప్రకారం క్రమ సంఖ్యను పాటిస్తూ నిమజ్జన ర్యాలీని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చెన్నూరు పట్టణ సీఐ బన్సీలాల్, చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, కౌన్సిలర్లు అజీమ్, సంతోష్, కో ఆప్షన్ సభ్యులు సాధన బోయిన కృష్ణ, పెద్దింటి శ్రీనివాస్, బ్రహ్మయ్య, శాంతి కమిటీ నాయకులు, బి. జనార్దన్ రావు, బొల్లంపల్లి లక్ష్మీరాజ గౌడ్, పట్టణంలోని వివిధ కుల సంఘాల నాయకులు, గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీ ప్రభావం.. కందుకూర్ లో భూముల ధరలకు రెక్కలు!

**రియల్ ఎస్టేట్‌లో పెరుగుతున్న పెట్టుబడిదారుల ఆసక్తి**

**దాచేపల్లి రఘుబాబు 9490120094**

**కందుకూర్ న్యూస్ (సెప్టెంబర్ 4) జనసముద్రం**



ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో కందుకూరు మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటోంది. భవిష్యత్‌లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉండటంతో భూములు, ప్లాట్ల కొనుగోళ్లపై పెట్టుబడిదారుల్లో ఆసక్తి పెరుగుతోందని రియల్ ఎస్టేట్ వ్యాపారి రఘుబాబు తెలిపారు.

ఫ్యూచర్ సిటీకి సమీప ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారి కనెక్టివిటీ తదితర అంశాలు రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఊతమిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో కందుకూరు మండలంలోని పలు ప్రాంతాల్లో భూముల ధరలు క్రమంగా పెరుగుతున్నాయని తెలిపారు.

"ఇప్పుడే పెట్టుబడి పెడితే భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉండొచ్చు" అని రఘుబాబు పేర్కొన్నారు. అయితే భూమి కొనుగోలు చేసే ముందు అన్ని అధికారిక పత్రాలు, లేఅవుట్ అనుమతులు, టైటిల్ తదితర అంశాలను పరిశీలించాలని సూచించారు.

# ముష్టికుంట్ల గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శుక్రవారం, సెప్టెంబర్ 4:-**

మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని స్థానిక శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కృష్ణాష్టమి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'ఉట్టి కొట్టు' (ఉట్లోత్సవం) కార్యక్రమం కనులపండువగా సాగింది. ఈ ఉట్లోత్సవంలో ముష్టికుంట్ల గ్రామ యాదవ సోదరులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువకులు ఉత్సాహంగా పోటీ పడి ఉట్టిని కొట్టడంతో ఆలయ ప్రాంగణమంతా జై శ్రీకృష్ణ స్మరణలతో మార్మోగింది. గ్రామస్తులందరూ ఏకమై భక్తిభావంతో ఈ వేడుకను జరుపుకోవడం పట్ల పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణ పరమాత్ముని కృపకు పాత్రులయ్యారు.

# మిట్టకందల గ్రామంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పాములపాడు:-పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రుక్మిణి రాధాకృష్ణ శ్రీ కృష్ణాష్టమి వేడుకలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్ అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేసి, అందరూ గ్రామంలో సుఖ సంతోషాలతో, అన్నదమ్ములుగా కలిసి వెలిసి ఆదర్శంగా జీవించాలన్నారు. ఆ దేవుడి దయవల్ల ఇప్పటికైనా మంచి వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువకు గండి.. పొలాల్లోకి వరద నీరు



చిలుకూరు సాగర్ మేజర్ ఎడమ కాలువకు గుర్తు తెలియని వ్యక్తులు గండి పెట్టడంతో సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కరకాయిలగూడెం పరిధిలో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. భారీగా నీరు పొలాల్లోకి దూసుకెళ్లడంతో చేతికొచ్చిన పంటలు నీట మునిగి రైతులు ఆందోళన చెందుతున్నారు.గండి పడి గంటలు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీరు అంతకంతకూ చేరుతుండటంతో నష్టం పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీటిపారుదల శాఖ మంత్రి ఇలాకాలోనే ఇలా జరగడం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. వెంటనే గండిని పూడ్చి, పంట నష్టాన్ని అంచనా వేసి గండి పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వేలేరులో సర్పంచ్‌పై ఆరోపణలు - సొంత పనులకు పంచాయతీ కార్మికులా

గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ తన సొంత పనులకు వాడుకుంటున్నారని వేలేరు గ్రామస్థులుఆరోపిస్తున్నారు.

వాటర్ ప్లాంట్ నుంచి ఇంటికి నీళ్లు తెప్పించడం, సొంత వెంచర్‌లో మొక్కలకు నీళ్లు పోయించడం, కొడుకును స్కూల్లో దింపడం వంటి పనులకు కార్మికులను వాడుతున్నారని, అలాగే తల్లిదండ్రులు, అన్నా వదినల ఇళ్ల ముందు ఊడ్పించి ముగ్గులు వేయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

సర్పంచ్ కు ఎదురు చెప్పలేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, ప్రశ్నించిన వారిని సంక్షేమ పథకాలు రాకుండా చేస్తానని బెదిరిస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు.

ఈ ఆరోపణలపై ఎంపీడీవో, డీపీవో, కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ముచ్చర్లలో సుద్దాల శ్రీనుకు ఘన నివాళి

## కుటుంబ సభ్యులను పరామర్శించిన కంద పెద్ద నర్సింహ

కందుకూరు న్యూస్ (సెప్టెంబర్ 4) జనసముద్రం

ముచ్చర్ల గ్రామానికి చెందిన సుద్దాల శ్రీను మృతి చెందడంతో ఆయన భౌతికకాయానికి టీ ఎంఆర్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా కంద పెద్ద నర్సింహ మాట్లాడుతూ.. సుద్దాల శ్రీను మృతి బాధాకరమని, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుతూ, శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ దేవేందర్ హాజరై సుద్దాల శ్రీనుకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

గ్రామానికి చెందిన పలువురు నాయకులు, స్థానికులు, బంధువులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్

## ఈ నెల 6వరకు జిల్లాలో పర్యటన

- గ్రామీణ జర్నలిస్టులకు రిఫ్రెషర్ తరగతుల నిర్వహణ

నెల్లూరు, సెప్టెంబరు 4 : జనసముద్రం జిల్లా ప్రతినిధి

అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ ఈ నెల శుక్రవారం నుంచి6వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని సీఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ కస్తూరి బాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబరు 4వ తేదీ (శుక్రవారం) సాయంత్రం 4.55 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ లో బయలుదేరి, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అనంతరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.

సెప్టెంబరు 5వ తేదీ (శనివారం) ఉదయం 9.30 గంటలకు నెల్లూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు జడ్పీ సమావేశ మందిరానికి చేరుకుంటారు. అక్కడ నెల్లూరు జిల్లాకు చెందిన గ్రామీణ జర్నలిస్టులకు నిర్వహించే రిఫ్రెషర్ తరగతుల్లో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు జడ్పీ సమావేశ మందిరం నుంచి బయలుదేరి 5.30 గంటలకు ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.

సెప్టెంబరు 6వ తేదీ (ఆదివారం) ఉదయం 9 గంటలకు ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి బయలుదేరి 9.30 గంటలకు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం సమావేశ మందిరానికి చేరుకుంటారు. అక్కడ నెల్లూరు జిల్లాకు చెందిన జర్నలిస్టులకు నిర్వహించే రిఫ్రెషర్ తరగతుల్లో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు తిక్కన ప్రాంగణం నుంచి బయలుదేరి 5.30 గంటలకు ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి చేరుకుంటారు. రాత్రి 9.15 గంటలకు ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి బయలుదేరి 9.35 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుని.

రాత్రి 9.55 గంటలకు విజయవాడకు బయలుదేరుతారని ఆ ప్రకటనలో వారు తెలిపారు.



సామూహిక వరలక్ష్మి వ్రతాల ఏర్పాట్లపై వివరిస్తున్న ఆలయ ఈవో వి. త్రినాథరావు

# ద్వారకాతిరుమలలో 11న సామూహిక వరలక్ష్మి వ్రతాలు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 4 ద్వారకాతిరుమల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 11న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వి.త్రినాథరావు తెలిపారు. శ్రావణమాస వేడుకల్లో భాగంగా ఆలయ తూర్పువైపున ఉన్న అనివేటి మండపంలో ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఓటర్ల జాబితా పై క్లైములు మరియు అభ్యంతరాలు స్వీకరణ.

నెల్లూరు, సెప్టెంబర్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్-2026) లో భాగంగా1అర్హత తేదీ ఆధారంగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై క్లెయిమ్లు మరియు అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 5(శనివారం) మరియు 6 (ఆదివారం) తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు.

ఈ ప్రత్యేక తేదీలలో జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ ) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలచే నియమించబడిన బూత్ లెవల్ ఏజెంట్లు ( బిఎల్ఎఎస్ ) తో కలిసి ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారు.

పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలు, ASDD జాబితాలు, అలాగే అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8 లను అందుబాటులో ఉంచి, ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేసి, దరఖాస్తులను స్వీకరిస్తారు.

ఈ ప్రత్యేక శిబిరాలలో ముఖ్యంగా 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు మరియు అర్హత గల యువ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు, అలాగే ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు లేని పౌరులు, పేరు లేదా ఇతర వివరాల్లో మార్పులు అవసరమైన వారు, అలాగే అభ్యంతరాలు లేదా తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించుకోవచ్చు. కావున ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం కోరుతున్నాము.

# రోడ్డు నాణ్యతను పాటించండి.




నెల్లూరు, సెప్టెంబర్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కోట మండలపరిధిలో ని విద్యానగర్ నుండి గూడలి వరకు అలాగే కోట నుంచి గూడూరు వీటిఆన్నింటికీ కేంద్ర బిందువువైన కోట అస్తవ్యస్థంగా ఉన్న రోడ్ గురించి ప్రజలుగూడూరు నియోజకవర్గంశాసన సభ్యులు. పాశిం. సునీల్ కుమార్ తెలుపగా ఆయన కోట మండలం లోని రోడ్లుకు మరమ్మత్తులు జరుగుతున్న ప్రాంతని పరిశీలించి రోడ్డునాణ్యత ప్రమాణల పై అక్కడఉన్న అధికారులను అడిగితెలుసు కొన్నారు. విద్యా నగర్ లో స్కూల్ కి వెళ్లి విద్యా ర్థు. అలాగే నిత్యశీ ప్రయాణంచే ప్రయాణికులు ఏదో ఒక రకంగా రోడ్డు ప్రమాదలకుగురిలౌతున్నారని. ఎమ్మెల్యే పాశిం. ఆవేదన వ్యక్తం చేశారు .

చాలా కాలం నుంచి ఈ రోడ్డు చిన్న పాటి వర్షనికే ఆస్త వ్య స్తంగా తయారౌ తున్నాయని. ఈగుంతలరోడ్డులో ప్రజలు ప్రయాణచాలన్న రాక పోక లు సాగించలన్న చాలా ఇబ్బందిగా ఉందన్నారు. కాబట్టి ఈ రోడ్డు వేసిటపుడు నాణ్యత ను పాటించా లాని వారిని కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి మహోత్సవములు

దొనకొండ సెప్టెంబర్ 4 జన సముద్రం :



మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని దొనకొండ శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీకృష్ణ పరమాత్మకు ఉదయం 6 గంటల నుండి ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ మహన్యాస పూర్వక గణపతి పూజ కలశ స్థాపన స్వామివారికి పంచామృతాలతో అభిషేకములు చేసి ప్రత్యేక అలంకరణ చేసి శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి సహస్రనామార్చనలు భగవద్గీత పారాయణం గోపూజ నిర్వహించి పొంగలి మహా నైవేద్యం సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు

# కీసరలో రేషన్ డీలర్లకు ఘన సన్మానం..

- పండుగలు, సెలవులు లేకుండా సేవ "అహర్నిశలు కృషిడ లబ్ధిదారులకు
- ఆహార భద్రత రేషన్ డీలర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు!"
- రేషన్ డీలర్ల సేవను గుర్తించిన కీసర మండల సామాజిక సేవ కార్యకర్తలు తుడుం శ్రీనివాస్, రాగుల రమేష్ ముదిరాజ్
- కీసర మండల రేషన్ డీలర్ అధ్యక్షులు పెద్దలు గౌరవ తటాకం వెంకటేష్ శర్మ, మరియు కుంటోళ్ల విజయచందర్, గండు లాలి యాదవ్ లకి గౌరవ గణ సన్మానం "




కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,
జనసముద్రం న్యూస్. ఎస్.బాలకృష్ణ రెడ్డీ :

కీసర మండలంలో రేషన్ లబ్ధిదారులకు నిరంతరం బియ్యం, ఇతర ఆహార ధాన్యాల సరఫరాను ఖచ్చితంగా అందిస్తూ, ప్రభుత్వ ఆహార భద్రతా పథకాన్ని గ్రౌండ్ లెవల్‌లో విజయవంతం చేస్తున్న రేషన్ డీలర్ల సేవను గుర్తిస్తూ, ఈరోజు కీసర మండల సామాజిక సేవ కార్యకర్తలు రేషన్ డీల్లర్లకి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

కీసర మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు తటాకం వెంకటేష్ శర్మ మాట్లాడుతూ:

"మా రేషన్ డీలర్ల సేవను అధికారులు గానీ, నాయకులు గానీ, ఇతర అనధికారులు గానీ ఇంతవరకు గుర్తించలేదు. కానీ కీసర మండల సేవా కార్యకర్తలు మా సేవను గుర్తించడం ఎంతో సంతోషంగా ఉంది అని రేషన్ లబ్ధిదారులకు ఎప్పుడూ సమయానికి బియ్యం సరఫరా చేయడమే మా లక్ష్యం. వారి ఆశీస్సులతో ముందుకు సాగుతాము" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త శ్రీనివాస్, కీసరగుట్ట బుడిగ జగన్, చిలక ముత్యాలు ముదిరాజ్, పండుగ రాజలింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు గురుపూజోత్సవం వేడుకలు.

నెల్లూరు, సెప్టెంబర్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

సెప్టెంబర్ 5 - 2026 శనివారం ఉదయం 9 గంటలకి తిక్కన ప్రాంగణం, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ సముదాయం, నెల్లూరు నందు పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.

విద్యార్థులలో జ్ఞాన వికాసంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, మానవీయత వంటి సద్గుణాలను పెంపొందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తున్న ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.

ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అంకితభావం, నిబద్ధత, నిరంతర కృషిని ప్రశంసిస్తూ 20 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 20 మంది స్కూల్ అసిస్టెంట్లు మరియు 18 మంది ప్రధానోపాధ్యాయులను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బహుకరిస్తూ సత్కరించడం జరిగింది.

విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవం, కృతజ్ఞతాభావాలను వ్యక్తం చేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించేవారు మాత్రమే కాకుండా, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, విలువల పరిరక్షణకు, భవిష్యత్ నిర్మాణానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకులని వక్తలు పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను, దేశ ప్రగతికి నాణ్యమైన విద్య అందించే ఉపాధ్యాయుల కృషి ప్రాధాన్యతను ప్రముఖంగా వివరించారు.

ఉపాధ్యాయుడు ఒక వ్యక్తిని మాత్రమే తీర్చిదిద్దడు, ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని, చివరకు ఒక దేశ భవిష్యత్తును నిర్మిస్తాడు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే ఉపాధ్యాయుల సేవలుసమాజానికి ఎల్లప్పుడూ చిరస్మరణీయమైనవి. వారి త్యాగం, అంకితభావం, స్ఫూర్తి భావితరాలకు బలమైన పునాదులు వేస్తాయి. అందువల్ల ఉపాధ్యాయులను గౌరవించడం అనేది ఒక రోజుకే పరిమితమైన ఆచారం కాకుండా, విద్యకు, జ్ఞానానికి, విలువలకు మనం అందించే శాశ్వత గౌరవానికి ప్రతీకగా నిలవాలి.

సదరు కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు పాల్గొనడం జరుగునని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కొత్తవలసలో ఘనంగా పట్టా పాస్ పుస్తకాల పంపిణీ

## జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి హాజరై పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు

అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 3

అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీ కొత్తవలస గ్రామంలో రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రైతుల భూములకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు అందజేయడం ద్వారా భూ హక్కులకు మరింత భరోసా కల్పించే దిశగా ఈ కార్యక్రమం జరిగింది.

మండల తహసిల్దార్ వీరభద్ర చారి మరియు విలేజ్ రెవెన్యూ అధికారి రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి హాజరై రైతులకు పట్టా పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన, పట్టా పాస్ పుస్తకాలు భూమిపై రైతుల హక్కులకు సంబంధించిన ముఖ్యమైన పత్రాలని, వాటిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.

రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సేవలు, రెవెన్యూ సంబంధిత సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భూములకు సంబంధించిన రికార్డుల్లో ఏవైనా సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అనంతగిరి జనసేన పార్టీ మండల నాయకులు పాంగి లక్ష్మణ్, సాగర మధు, ఎగువ శోభ పంచాయతీ నాయకులు చిన్న, రామారావు, సురేష్, స్థానిక మాజీ సర్పంచ్ సింహాద్రి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు పాంగి రవీంద్ర, విలేజ్ సర్వేయర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే కొత్తవలసకు చెందిన పలువురు రైతులు ఈ కార్యక్రమానికి హాజరై పట్టా పాస్ పుస్తకాలను స్వీకరించారు. తమ భూములకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు అందుకోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి మాట్లాడుతూ, రైతుల భూమి హక్కులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులకు రెవెన్యూ శాఖ ద్వారా అందాల్సిన సేవలు సకాలంలో అందేలా కృషి చేయాలని, గ్రామస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

రైతుల భూములకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండటం, పట్టా పాస్ పుస్తకాలు అందుబాటులో ఉండటం భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ సేవలు, రుణాలు మరియు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు.

కొత్తవలసలో జరిగిన ఈ పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం రైతులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు రాజకీయ నాయకుల సమక్షంలో సజావుగా కొనసాగింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై స్థానిక రైతులు అధికారులకు, కార్యక్రమానికి హాజరైన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


# విద్యుత్ ఘాతానికి ప్రైవేట్ లైన్ మాన్ మృతి

నెల్లూరు, సెప్టెంబర్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని పాలెం పాడు గ్రామంలో జరిగింది.

ఆ గ్రామ దళిత వాడలో ఉన్న విద్యుత్ స్తంభం పై ఎక్కి సమస్య సరిచేయాలని నిమిత్తంతో

ప్రైవేటు లైన్మెన్ గా పనిచేస్తున్న దొడ్డి గుంటకయ్య (36) విద్యుత్ ఘాతానికి బలై తీగలపైనే పడి మృతి చెందాడు. గుంటకయ్య ఎక్కిన త్రీ ఫేస్ స్తంభానికి ఇటు దళిత వాడలోని ట్రాన్స్ఫార్మర్, అటు బీసీ కాలనీలోని ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ సరఫరా జరుగుతుంది అని అక్కడి ప్రజలు అంటున్నారు. ఓవైపు మాత్రమే ట్రాన్స్ఫార్మర్ ఆపి స్తంభంపై ఎక్కడంతోనే విద్యుత్ ప్రమాద బారిన పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఈ సంఘటన





చూసినవారు అంటున్నారు.

ఏది ఏమైనా ఆ గ్రామానికి సంబంధించిన డిపార్ట్మెంట్ లైన్మెన్ ఆ సమయంలో అక్కడ లేకపోవడం, విద్యుత్ సరఫరా వంటి విషయాలు ప్రైవేట్ లైన్మెన్ కు తెలియకపోవడంతో ప్రమాద బారిన పడి ప్రాణాలు విడిచినట్లు అంటున్నారు.

ఇలాంటి నిర్లక్ష్యపు సంఘటనలలో ప్రైవేటు లైన్మెన్లు ఎందరో బలి అవుతున్నా డిపార్ట్మెంట్ తప్పిదాలను సరి చేయడం లేదని విమర్శిస్తున్నారు. జీవనోపాధి కోసం ప్రైవేట్ లైన్ మెన్ గా పనిచేస్తూ మృతి చెందడంతో భార్య, పిల్లల సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది.



# మూడో వార్డు లో పర్యటించిన వైస్ చైర్పర్సన్ జూపల్లి

జనసముద్రం న్యూస్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వరావుపేట.

గ్రామం మూడో వార్డు చిన్నంశెట్టి బజారులో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పర్యటించారు. మూడో వార్డు కౌన్సిలర్ చిన్నంశెట్టి శ్రీను. స్థానిక ప్రజలను కలిసి వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సంకవల్లి వీరభద్రరావు, యూత్ డైనమిక్ లీడర్ జూపల్లి ప్రమోద్, కౌన్సిలర్లు చిన్నంశెట్టి శ్రీను, తిరుమల శెట్టి వెంకన్న బాబు, మిండ హరిబాబు, నారాయణపురం వైస్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీను, దండా బత్తుల రమేష్, కర్నాటి శ్రీను, కర్నాటి

# సుర సముద్రం చెరువును పరిశీలిస్తున్న చైర్మన్ పత్యనాయక్.



జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్

అమనగల్ సూరసముద్రం చెరువును మునిసిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ మొక్తల వెంకటయ్య యనుమల రమేష్ ఎర్రవోలు మహేష్ మున్సిపాలిటీ సిబ్బంది తో కలిసి సురసముద్రం చెరువును సందర్శించి చెరువులో కలుస్తున్న చెత్తాచెదారాన్ని పరిశీలించి మున్సిపాల్టి సిబ్బందితో శుభ్రం చేయిస్తున్న మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ ఆయన మాట్లాడుతూ మన చెరువును మనమే సుందరంగా తీర్చిదిద్దుకోవాలని అందుకు మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని మన ఊరు మన చెరువు ను మనమే కాపాడుకోవాలని చికెన్ మటన్ చాపల వ్యర్థాలు ఆసుపత్రుల సిరంజీలు పగిలిపోయి గాజు ముక్కలు పాత బట్టలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వ్యర్థాలు మనమే పడేస్తున్నాం చెరువులో పడేయకుండా మన ఇంటి దగ్గరికి వచ్చే మున్సిపాలిటీ ఆటోలో తడి పొడి చెత్తను వేరు చేసి ఆటోలతో వచ్చే మున్సిపాలిటీ సిబ్బందికి ఇచ్చి సహకరించాలని. దయచేసి శుభ్రతను పాటించి మన ఊరిని మన చెరువును కాపాడాల్సిన బాధ్యత మన పైన ఉందని పత్య నాయక్ తెలిపారు.

# శ్రీ దత్త సాయి మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





మొగల్తూరు సెప్టెంబర్ 4 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా మొగల్తూరు శ్రీ దత్త సాయి మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది మహిళలు పాల్గొని వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, వ్రతాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా వేద సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్రతంలో పాల్గొన్న మహిళలందరికీ చీరలు, లక్ష్మీ రూపులను అందజేశారు. అలాగే వ్రతానికి అవసరమైన పూజా ద్రవ్యాలు, ప్రసాదాలు, అన్న ప్రసాదాన్ని శ్రీ దత్త సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారినిదర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

# ఇళ్లకు వెళ్లి విద్యార్థులను బైక్ పై తీసుకెళుతున్న మాస్టర్“ నల్లగొండు. హరినాథ రెడ్డి.



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్4:

నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అంకితభావంతో పనిచేస్తున్న దివ్యాంగ మాస్టర్ పై ప్రత్యేక కథనం. విద్యార్థులు లేక బడులు మూసివేసే పరిస్థితుల్లో పోలిబుచ్చే గారి పల్లి గ్రామానికి చెందిన మండల పరిషత్ దివ్యాంగ ఉపాధ్యాయుడు నల్లగొండు. హరినాథ రెడ్డి అంకిత భావంతో పనిచేస్తూ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారు. దీంతో ఆయన గత రెండు సంవత్సరాల నుంచి ఒంటిమిట్ట గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులను నిత్యం తన బైక్ పై పెద్దకొత్తపల్లి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తీసుకువెళ్లి మళ్లీ తీసుకొస్తున్నారు..

ఆయన విద్య బోధనపై నమ్మకం కలగడంతో తల్లిదండ్రులు సహకరిస్తున్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేస్తే ప్రతి పాఠశాల మూయాల్సిన పని ఉండదని పలువురు పేర్కొంటున్నారు..

# మానవుడి ప్రతి దశలోనూ కొలువై యున్న కృష్ణ భగవానుడు





**- కర్తవ్య దీక్షను జీవనసూత్రంగా తెలిపిన గీతాచార్యుడు శ్రీకృష్ణుడు**

**- ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు**

భీమవరం సెప్టెంబర్ 4 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

కర్తవ్య దీక్షను జీవనసూత్రంగా తెలిపిన గీతాచార్యుడు శ్రీకృష్ణుడని, ప్రేమ, స్నేహం ధర్మాచరణను బోధించారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పాలకోడేరు మండలం గరగపర్రులోని ఇస్కాన్ మందిరంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా హరినామ సంకీర్తన, నృత్య కీర్తన, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మానవ జీవితంలో గీత బోధనలు ప్రభావశీలమైనవని, మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటాడని, ఆ శ్రీకృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం సభ్యులు, వబిలిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

# దైద గ్రామంలో జరిగిన రాధాకృష్ణ మూర్తుల ధ్వజ స్తంభం ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం





జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
గురజాల మండలం, సెప్టెంబర్ 5;

గురజాల మండలం లోని దైద గ్రామంలో బుధవారం రాధాకృష్ణ మూర్తుల ధ్వజ స్తంభం ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో నూతన ధ్వజ స్తంభాలను ప్రతిష్టించారు. మారమూల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఆలయ సన్నిధిలో ఉచిత భోజనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# ఎస్ఐఆర్ సర్వే గడువు సమీపిస్తుండటంతో మీసేవ కేంద్రాల్లో రద్దీ



జన సముద్రం న్యూస్ । నాంపల్లి, నల్లగొండ । సెప్టెంబర్ 4

నాంపల్లి: తెలంగాణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియకు సంబంధించి ఈ నెల 15వ తేదీని చివరి తేదీగా భావిస్తూ ప్రజలు వివిధ ధ్రువపత్రాలు అవసరమైన సేవల కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో మీసేవ కేంద్రాల వద్ద ప్రజలుపెద్దసంఖ్యలో చేరడంతో రద్దీ నెలకొంటోంది. ఈ సందర్భంగా కత్తి రవీందర్ రెడ్డి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ సర్వే గడువు సమీపిస్తుండటంతో ప్రజలు అవసరమైన ధ్రువపత్రాల కోసం మీసేవ కేంద్రాలకు పెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిపారు.ప్రజల రద్దీని దృష్టిలో పెట్టుకుని మీసేవ నిర్వాహకులు ఓపికగా ప్రతిఒక్కరికీసేవలుఅందించడంఅభినందనీయమన్నారు.అదేవిధంగా ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్న ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది గ్రామ పంచాయతీ జీపీఓలు సంబంధిత అధికారులు, సిబ్బందికి కత్తి రవీందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు మీసేవ నిర్వాహకులు గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. నాంపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సర్వేకు సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ప్రతి గ్రామంలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు ఇబ్బందులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కత్తి రవీందర్ రెడ్డి తెలిపారు.ప్రజలకు అవసరమైన సేవలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# నెల్లూరు జిల్లాకే ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం.

**- శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంను అభివృద్ధి చెయ్యాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనేక సంవత్సరాలు నుండి ప్రయత్నాలు చేస్తున్నారు.**

**- ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు అన్నీ ఫలించాయి.**

**- నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం నందు ఈ నెల 6వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు 8 కోట్ల 75 లక్షల రూపాయలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**





నెల్లూరు, సెప్టెంబర్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ఈ నెల 6వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది.కావున నెల్లూరు రూరల్ ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావలసిందిగా కోరుచున్నాము. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి కృషి ఫలితంగా నరసింహకొండ అభివృద్ధికి రూ.8 కోట్ల 75 లక్షల నిధులు మంజూరు కావడం హర్షణీయం. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి .

శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులు మరియు పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి భక్తులు మరియు నెల్లూరు రూరల్ ప్రజలు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

కూటమి ప్రభుత్వం అధికాంలోకి వచ్చాక ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ లో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శ్రీ వేదగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ గ్రీవెన్స్ సెల్ ఇంచార్జ్ మంగళపూడి భాస్కర్ రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బెలుమ్ శ్రీనివాసులు రెడ్డి, సింహాద్రి నాయుడు, తోడేటి మురళి, దబ్బుగుంట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఆర్ జె సిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04


విజయపురి సౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాలురు)లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులు శ్రీకృష్ణుని భక్తి గీతాలు, ప్రార్థనలతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేలా సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టేందుకు పోటీపడడంతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.

శ్రీకృష్ణుని బాల్య లీలలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని ప్రిన్సిపాల్ తెలిపారు.

# శ్యామలాంబ దేవస్థాన మండపం దగ్గర కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న: కామినేని



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
కైకలూరు నియోజకవర్గం సెప్టెంబర్ 4

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం

కైకలూరులో శ్రీశ్రీశ్రీ శ్యామలాంబ అమ్మ వారి దేవస్థానం మండపం నంది శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగాఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని ముందుగా అందరికి శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈరోజు అందరూ కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంతో ఆ కృష్ణ పరమాత్ముని పుట్టినరోజును జరుపుకోవాలని ద్వాపర యుగంలో అధర్మం పెరిగిపోయినప్పుడు, దుష్టశిక్షణ కోసం, శిష్టరక్షణ కోసం ఆ మహావిష్ణువు శ్రీకృష్ణుడిగా ఈ భూమిపై అవతరించారని శ్రీకృష్ణుడు కేవలం ఒక దేవుడు మాత్రమే కాదు, ఆయన ఒక గొప్ప మార్గదర్శి. ఆయన జీవితం మనందరికీ ఎన్నో పాఠాలను నేర్పుతుంది. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడికి ఆయన అందించిన భగవద్గీత సందేశం ప్రపంచానికే దిక్సూచి. “ఫలితాన్ని ఆశించకుండా నీ కర్తవ్యాన్ని నిర్వహించు“ అని ఆయన చెప్పిన మాటలు, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పాటించాల్సిన పరమ సత్యం. కుచేలుడితో ఆయన చూపిన స్నేహం, పేద-ధనిక అనే భేదాలు లేని నిజమైన మైత్రికి నిదర్శనం. సమాజంలో ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలనే సందేశం ఇందులో ఉంది.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ ఆలయానికి స్థలం కేటాయించండి: నేషనల్ కమిషన్ షెడ్యుల్ ట్రైబ్స్ మెంబర్ కు వినతి



జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 04

విజయపురిసౌత్: విజయపురిసౌత్ లోని సేవాలాల్ కీమాలాల్ జంక్షన్ వద్ద సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయానికి స్థలం కేటాయించాలని నంగారాభేరి బంజారా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు,ఆలయ ధర్మకర్త కంరంటోత్ పాండు నాయక్ శుక్రవారం హైదరాబాద్ లో నేషనల్ కమిషన్ షెడ్యుల్ ట్రైబ్స్ మెంబర్ డా.జటావాత్ హ్యసేన్ నాయక్ ను కలిసి విన్నవించుకున్నారు.సేవాలాల్ మహరాజ్ ఆలయం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని జూన్ 19 న ఢిల్లీ లో కమిషన్ చైర్మన్ ను కలిసి విన్నవించుకున్నట్లు తెలిపారు.రెవిన్యూ,కలెక్టర్ కార్యాలయానికి సమస్యను పరిష్కరించాలని కమిషన్ కోరినట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టనందున కమిషన్ ఆధ్వర్యంలో సివిల్ కోర్ట్ నిర్వహించి జిల్లా అధికారుల సమక్షంలో సమస్యను పరిష్కరిస్తారని పాండు నాయక్ తెలిపారు.

## హెచ్ఐవీపై అవగాహనకు వీధి నాటకాల ప్రదర్శన



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 04**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ పల్నాడు జిల్లా వారి సహకారం తో స్థానిక క్యాంపు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 04 వ తారీకు ఉదయం 9:00 గంటలకు మార్కెట్ సెంటర్ నందు మిరియాల శ్రీనివాస్ రావు కళాజాత బృందాలతో వీధినాటకముల ద్వారా హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ వీధి నాటకములు ద్వారా హెచ్ ఐ వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ ఐ వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ ఐ వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ ఐ వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గురించి, సుఖవ్యాధులు మరియు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగం గురించి, హెచ్ ఐ వి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి ప్రజలలో అవగాహనా కల్పించారు.సి హెచ్ సి సెంటర్ ఐ సి టి సి కౌన్సిలర్ హనుమంత్ రావు మరియు క్యాంపు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కొండా పవన్ కళ్యాణ్ మరియు ఎమ్ ఇ ఎ వి. శివ క్యాంపు ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## న్యూ టన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబరు 04:**

అలుగురాజుపల్లిలోని న్యూ టన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

ప్రత్యేకంగా నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టికొట్టి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. విద్యార్థుల కేరింతలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి జున్నా శ్రీనివాసరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎస్. నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖాసిం, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందుతుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.



## 'ప్రజా చేరువ' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

సెప్టెంబర్ 5వ తేదీన అనగా శనివారం ఉదయం:10:00 గంటలకు రాయచోటి నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చే 'ప్రజా చేరువ' కార్యక్రమం నిర్వహించబడుతుంది.

ఈ సందర్భంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు, అధికారులతో క్రింద తెలిపిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

కావున లక్కిరెడ్డిపల్లి మండలంలోని క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జిలు, బూతు ఇన్చార్జులు, గ్రామ అధ్యక్షులు,కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని పై కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా మనవి అని లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి





**లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

అన్నమయ్య జిల్లా రాయచోటి లక్కిరెడ్డిపల్లె రింగ్ రోడ్డు దగ్గర గొల్లపల్లె లో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీకృష్ణుడి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీకృష్ణుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ లి, శ్రీకృష్ణుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊరు వాడ కృష్ణ అష్టమి వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

లక్కిరెడ్డిపల్లి మండల పరిసర ప్రాంతాలలో శ్రీ కృష్ణ దేవాలయాలనందు పల్లెల్లో ఇళ్ళవద్ద వారి వారి చిన్న పిల్లలను శ్రీకృష్ణుని వేషధారణ వేసి ఫోటోలు తీసుకుంటూ వారి బుడిబుడి అడుగులను ఇంటిలోకి వేయించుకున్నారు అలాగే దేవాలయాల నందు ప్రసాదాలను, పంచి పెట్టి అన్నదానాలు చేశారు చిన్నపిల్లలు మరియు భక్తులు దేవాలయాలకు వెళ్లి శ్రీకృష్ణుని దర్శించుకుని పూజలు నిర్వహించారు పెద్దవారు పిల్లలకు కృష్ణునుని గురించి కథలు వివరించారు





## దేవాలయాల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 4;**

తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీవాణి ట్రస్టు ద్వారా మాచర్ల నియోజకవర్గంలో వివిధ దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ ఏపీ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది..! వాటి వివరాలు... 1)రెంటచింతల మండలం, మంచికల్లు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నిర్మాణాలకు నిధులు - రూ. 40 లక్షలు, (2) మాచర్ల మండలం, పశువేముల గ్రామంలో శ్రీ సంతు సేవాలాల్ స్వామి వారి దేవాలయం నిర్మాణానికి నిధులు - రూ. 40 లక్షలు, (3) వెల్దుర్తి మండలం, బోదిలవీడు గ్రామంలో శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం నిర్మాణానికి నిధులు - రూ. 40 లక్షలు, (4). వెల్దుర్తి మండలంలోని, పట్లవీడు గ్రామంలో శ్రీ రామాలయం నిర్మాణానికి నిధులు - రూ. 40 లక్షలు , మొత్తం = రూ. 1 కోటి, 60 లక్షలు నిధులు మంజూరు చేస్తూ.. శుక్రవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది..!

## ఉదయం ఒక పార్టీ.. రాత్రి మరో పార్టీ.. ఈ ద్వంద్వ రాజకీయాలపై అధిష్టానం దృష్టి సారించాలి.

**నెల్లూరు, సెప్టెంబర్ 4,**
**జనసముద్రం న్యూస్ ,జిల్లా ప్రతినిధి.**





గూడూరు నియోజకవర్గంలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా కొందరి రాజకీయ వ్యవహారశైలి కనిపించడం బాధాకరం. చిల్లకూరు మండలం మోమిడి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ ఎస్ఈసీ సభ్యులు వేమారెడ్డి కుమార్ స్వామి రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తో కలిసి టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొనడం,

శంకుస్థాపనకార్యక్రమాలకు హాజరు కావడం వంటి విషయాలుకార్యకర్తల్లోచర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు ఇతర పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, మరోవైపు వైఎస్సార్‌సీపీలో కొనసాగుతూ కీలక హోదాలో చలామణి కావడం ఎంతవరకు సమంజసం? ముఖ్యంగా గతంలో టీడీపీలోకి వెళ్లి తిరిగి వైఎస్సార్‌సీపీలోకి వచ్చిన వారికి మళ్లీ ప్రాధాన్యత ఇవ్వడం, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తల్లోతీవ్రఅసంతృప్తికి కారణమవుతోంది.పార్టీ మారడం వ్యక్తిగత నిర్ణయం కావచ్చు.. కానీ రెండు పార్టీలకార్యక్రమాల్లోఒకేసారి కనిపిస్తూ రాజకీయ ప్రయోజనాలు పొందడం మాత్రం కార్యకర్తల విశ్వాసాన్నిదెబ్బతీసే అంశం.ఇలాంటి వ్యవహారాలపై వైఎస్సార్‌సీపీ అధిష్టానం వాస్తవాలను పరిశీలించి, పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరుతున్నాం.ఇది ఎవరి మీద వ్యక్తిగత వ్యతిరేకత కాదు, పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ఒక వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆవేదన.ఈ విషయాని అందరూగమనించవలసిన వసరం ఉంది.

## ద్వారకా తిరుమలలో రీ-సర్వే గ్రామసభ - రైతులకు అవగాహన



ద్వారకాతిరుమలలో రీ-సర్వే పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు.



ద్వారకాతిరుమలలో ఆంధ్రప్రదేశ్ రీ- సర్వే ప్రాజెక్టుపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ, సర్వే అధికారులు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 4 ద్వారకాతిరుమల.**

భూముల రీ-సర్వే ప్రక్రియలో భాగంగా ద్వారకాతిరుమల గ్రామంలో మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. భూ రికార్డుల ప్రక్షాళన, హద్దుల నిర్ధారణ, రీ-సర్వే వివరాల నమోదు తదితర అంశాలపై గ్రామస్తులకు, రైతులకు అధికారులు అవగాహన కల్పించారు.

రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను మరింత పారదర్శకంగా రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.గ్రామస్థులు తమ భూముల వివరాలను పరిశీలించుకోవాలని, తేడాలు, అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రీ-సర్వే పూర్తయితే భూముల సరిహద్దులు, విస్తీర్ణం, హక్కులకు సంబంధించిన వివరాలు మరింత స్పష్టతతో అందుబాటులోకి వస్తాయని, వచ్చిన అభ్యంతరాలనునిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు.ఈ గ్రామసభలో మండల రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు, అక్టోబర్ 2 నాటికి అర్హులకు పెన్షన్లు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం,ఉ ఎమ్మెల్యే చంటి

**జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా,సెప్టెంబర్ 4 ఏలూరు**



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శు క్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు సామాజిక భద్రతాగా పెన్షన్లు మంజూరు చేయాలని కోరగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఏలూరు జిల్లా : ఏలూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం : ది డెస్క్ :అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అక్టోబర్ 2 నాటికి అర్హులకు పెన్షన్లు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం ఉ ఎమ్మెల్యే చంటి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయాలని కోరగా, అర్హులైన ప్రతిఒక్కరికీపెన్షన్ అందేలాచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అక్టోబర్ 2 నాటికి అర్హులందరికీ సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు.

అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు.

అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

### పశు వైద్యశాలకు కేబినెట్ ఆమోదం పై హర్షం

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 04**





విజయపురిసౌత్:మాచర్లమండలంలో అచ్చమ్మకుంట తండా గ్రామంలో పశు వైద్యశాల ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో అచ్చమ్మకుంట తండాతో పాటు పరిసర గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.శుక్రవారం కూటమి నేతలతో పాటు రైతులు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

అచ్చమ్మకుంట తండా మరియు పరిసర గ్రామాల్లో వేలాది పశువులు ఉన్నాయని,పశువులకు చిన్నపాటి అనారోగ్యం వచ్చినా సుమారు 25 కిలోమీటర్ల దూరం తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొందని గ్రామ ప్రజలు తెలిపారు.తమ జీవనోపాధిని, పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పశువైద్యశాలను మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.పాడి పరిశ్రమ అభివృద్ధి, పశుపోషణ సంక్షేమానికిఈపశవైద్యశాలఎంతోదోహదపడుతుంద ని,పశువైద్యశాల ఏర్పాటుకు నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యులు లావు కృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి చేసిన కృషి ఎనలేనిదని గ్రామ ప్రజలు కొనియాడారు. తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పశు వైద్యశాల ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.ధారు నాయక్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన కృషి ఫలితంగానే తమ చిరకాల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ గ్రామ ప్రజల జీవనస్థితిగతులను అర్థం చేసుకుని పశువైద్యశాలను మంజూరు చేయడం పశుసంపద అభివృద్ధికి గొప్ప వరమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తమ ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందలేదని,సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ఫలాలను కూడా ప్రత్యక్షంగా అనుభవిస్తున్నామని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## చింతలపూడి సర్కిల్ పోలీస్ సిబ్బందికి సి.పి.ఆర్ (CPR) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్04**



ఏలూరు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలొ ప్రిన్సిపల్ ఏ. ప్రియాంక, పోలీసులకు సిపిఆర్ ఎలా చేయాలి, స్పృహ కోల్పోయిన వ్యక్తిని గోల్డెన్ అవర్ లో ఎలా రక్షించవచ్చు అనే అంశంపై ప్రత్యక్ష ప్రదర్శన (Demonstration) ద్వారా అందరికీ అర్థమయ్యే రీతిలొ వివరించారు,

ఈ కార్యక్రమంలొ జంగారెడ్డిగూడెం డీఎస్పీ వెంకటేశ్వర్లు, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, ఎస్సై సతీష్ కుమార్, ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల సమయంలొ పోలీసులే మొదట స్పందించే వారు కాబట్టి ఇలాంటి CPR శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని డీఎస్పీ అభిప్రాయపడ్డారు.

# ఆడండి,గెలవండి ప్రపంచాన్ని చూడండి

**- క్రీడాకారులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపు**
**- క్రీడల్లో ప్రతిభ చూపితే ప్రపంచ స్థాయికి ఎదిగే అవకాశాలు**
**- బాల్ బ్యాడ్మింటన్‌కు నేషనల్ గేమ్స్‌లో తిరిగి చోటు కల్పించేందుకు కృషి**
**- చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి**
**- తల్లిదండ్రులు అండగా నిలవాలి**

నెల్లూరు, సెప్టెంబర్ 4, జన సముద్రం జిల్లా ప్రతినిధి.
అల్లూరులో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ 12వ సీనియర్ స్త్రీ, పురుషుల అంతర జిల్లాల బాల్ బ్యాడ్మింటన్‌ఛాంపియన్‌షిప్2026ప్రారంభోత్సవంల ో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. సెప్టెంబరు 4, 5, 6 తేదీల్లో మూడు రోజుల పాటు రామకృష్ణ జూనియర్ & డిగ్రీ కాలేజ్‌లో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎంపీ ప్రారంభించారు. యరబోలు మురళీకృష్ణ రెడ్డి జ్ఞాపకార్థం ఈ ఛాంపియన్‌షిప్‌ను అల్లూరులో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.
ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,దేశంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి శ్రీ మన్‌సుఖ్ మాండవీయ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని చెప్పారు. చదువుతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు, యువత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బాల్ బ్యాడ్మింటన్‌ను స్కూల్ గేమ్స్ కేటగిరీలో నేషనల్ గేమ్స్ నుంచి తొలగించినట్లు తన దృష్టికి వచ్చిందని ఎంపీ తెలిపారు. దీనిపై తనకు ఒక వినతిపత్రం అందిస్తే, బాల్ బ్యాడ్మింటన్‌ను తిరిగి నేషనల్ గేమ్స్‌లో చేర్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.
క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ,తాను కూడా చిన్న వయసులో ఆంధ్రప్రదేశ్ తరపున అండర్19 క్రికెట్ ఆడినట్లు ఎంపీ గుర్తు చేసుకున్నారు. ఒక సందర్భంలో ప్రముఖ క్రికెటర్ శ్రీ సునీల్ గావస్కర్ తో కలిసి ఆడే అవకాశం తనకు లభించిందని తెలిపారు. ఆయనను ఆటోగ్రాఫ్ అడిగినప్పుడు 'ప్లే ద గేమ్ అండ్ సీ ద వరల్డ్' అని రెండు మాటలు రాశారని, అంటే ఆట ఆడండి.. ప్రపంచాన్ని చూడండి అనే సందేశాన్ని ఇచ్చారని చెప్పారు.
క్రీడాకారులందరూ కూడా కష్టపడి ఆడి ఆ స్థాయికి ఎదగాలని, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి శ్రీమతి పీవీ సింధు ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆమె కూడా తమ స్థాయి నుంచే ప్రారంభించి ప్రపంచ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగారని గుర్తు చేశారు.
క్రీడలు కూడా జీవితంలో కీలకమైన మలుపు తీసుకురాగలవని తెలిపారు.
తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఎంపీ కోరారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా పిల్లలను ప్రోత్సహిస్తేవారిభవిష్యత్తుకుఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న అన్ని జిల్లాల క్రీడాకారులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఓడినా, గెలిచినా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని, తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక సుబ్బయ్య జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు.

# కోరిన భక్తులకు కొండంత అండ.. కొంగుబంగారమైన కుందుర్పమ్మ దేవత.

## కుందుర్పమ్మ అమ్మవారికి ఘనంగా విశేష పూజలు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.





కుందుర్పి, సెప్టెంబర్ 4, జనసముద్రం న్యూస్ :
మండల కేంద్రమైన కుందుర్పి గ్రామదేవత కుందుర్పమ్మ అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించి, కుంకుమార్చన, ప్రత్యేక అర్చనలు, మహా మంగళహారతి వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.
అమ్మవారికి పూలమాలలు, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరణ చేశారు. ప్రత్యేక పూజల అనంతరం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.
భక్తులు తమ కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.
కోరినభక్తులకుకొండంతఅండగా,కొంగుబంగారమైన దేవతగా కుందుర్పమ్మ అమ్మవారిని భక్తులు విశ్వసిస్తారు. తమ కోరికలు నెరవేరిన సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.
పూజాకార్యక్రమాలఅనంతరంభక్తులకుతీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.
ప్రతి శుక్రవారం అమ్మవారిని దర్శించుకునేందుకు స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారని తెలిపారు. గ్రామ ప్రజలందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు కుందుర్పమ్మ అమ్మవారిని ప్రార్థించారు.

# స్వయంగా సందర్శించండి

**- నిత్యవసర సరుకులు అందించండి**
**- దాతలు కు గొప్ప అవకాశం**

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 04
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె నుండి 3.5 మూడున్నర కిలోమీటర్ దూరంలో ఉన్న పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ను రాజకీయాలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా మానవత్వం మన అందరిదీ మానవసేవే మాధవసేవ సహాయం




చేయడం అలవాటుగా మార్చుకోవడం అను నినాదాలు పైన కొనసాగుతున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ను దయా దాతృ హృదయంతో ధాతలు స్వయంగా సందర్శించి నిత్య అవసర సరుకులు, బియ్యం కందిపప్పు శనక్కాయ పప్పులు మంచి పప్పులు, నూనె మొదలగు నిత్యవసర సరుకులు అందించి



గొప్ప మానవత్వం చాటు కునే గొప్ప అవకాశం కలదని ఆశ్రమం బృందం పత్రికారంగానికి ప్రత్యేకంగా తెలిపారు
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్, 9703105755,9030068619,7382868619 ,9440883354,8919311024,798111979 1.

# కీసర ప్రధాన చౌరస్తాలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,
జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :
కీసర ప్రధాన చౌరస్తాలో యాదవుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవ కుల పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.
గ్రామప్రజలుసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి జంగయ్య యాదవ్, బొడుసు రమేష్ యాదవ్, మాజీ వార్డ్ మెంబెర్ బొట్టు రమేష్ యాదవ్, కృష్ణ యాదవ్, ముద్దం మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ముద్దం శివ యాదవ్,ఉపేందర్ యాదవ్,సతీష్ యాదవ్, మరియు యాదవ సంగం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

# జనరిక్ మందుల షాప్.. 4లక్షల సబ్సిడీ

## యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : నవులూరి శివారెడ్డి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 4;
బీసీ కులానికి చెందిన యువత ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా జనరిక్ మందుల షాప్ ను ఏర్పాటు చేసుకొనేందుకు ప్రభుత్వం 7.92 కోట్ల రూపాయలను విడుదల చేసింది. భీ ఫార్మసీ, ఢీ ఫార్మసీ పూర్తి చేసుకున్న బీసీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 198 జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు రాయితీ మరియు బ్యాంకుల ద్వారా లోన్ ఇవ్వనుంది. ఒక్కో షాపునకు 8 లక్షల రూపాయలు కానుండగా, ప్రభుత్వం బ్యాంకుకు 4 లక్షల రూపాయల సబ్సిడీ అమౌంట్ ఇవ్వనుంది. మిగిలిన 4 లక్షల రూపాయలు బ్యాంకు నుండి లబ్దిదారులకు లోన్ ఇప్పిస్తుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క బీసీ యువత ఉపయోగించుకొని, ఆర్థికంగా నిలదొక్కుకోవాలని శివారెడ్డి సూచించారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# యాదవ ట్రస్ట్ భవన్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



నెల్లూరు, సెప్టెంబర్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
నెల్లూరు జిల్లా యాదవ భవన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర జ్యోతి దంపతులు, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.
శ్రీ కృష్ణుని జీవన విధానం సమకాలీన మానవ జీవనానికి దిక్సూచి అన్న పుస్తకాన్ని ఈ సందర్భంగా బీద ఆవిష్కరించారు. నెల్లూరు జిల్లా యాదవ భవన్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్బంగా బీద మాట్లాడుతూ
వేల సంవత్సరాలు గడచినా భారతదేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా శ్రీ కృష్ణ భగవానుని జీవన విధానం, వాక్కును దిక్సూచి గా భావించి ఆచరిస్తున్నారు.
యుగాలు మారినా, తరాలు గడచినా, సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా శ్రీ కృష్ణుడు చూపిన మార్గం ఎన్నటికీ అనుసరణీయమని ఋజువు అవుతోంది.
నాటికి నేటికీ ఏనాటికి, శ్రీ కృష్ణుని సందేశాలు ఆదర్శనీయం, వాటిని తమ జీవన విధానానికి తగిన విధంగా అన్వయించుకొని ప్రతి ఒక్కరు స్ఫూర్తి పొందాలనీ తెలిపారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి రామాలయం వీధిలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 4
అల్లూరి జిల్లా చింతపల్లి రామాలయం వీధిలోని సకల దేవతల ఆలయం వద్ద ధర్మకర్త గోకాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి.
ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులతో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.
ఉట్టి కొట్టే పోటీలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని విజయ్ కుమార్, రెండవ బహుమతిని పెదపూడి కార్తికేయ గెలుచుకున్నారు. విజేతలను ఆలయ నిర్వాహకులు, పెద్దలు అభినందించారు.
**ఈ సందర్భంగా పెద్దిరెడ్లు బేతలుడు మాట్లాడుతూ,**
ధర్మకర్త గోకాడ సత్యనారాయణ సేవలను అభినందిస్తూ, గ్రామప్రజలందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాల తో ఉండాలని ఆకాంక్షించారు.
ధర్మకర్త గోకాడ సత్యనారాయణ మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి






ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, ప్రజలందరికీశాంతి,సౌభాగ్యం కలగాలని కోరుకున్నారు. భక్తుల సందడితో, చిన్నారుల ఆటపాటలతో చింతపల్లి రామాలయం వీధిలోని సకల దేవతల ఆలయం ప్రాంగణం శ్రీకృష్ణ అష్టమి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం... శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 04,
ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఉపాధ్యాయులు, విద్యారంగంలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్ నిర్మాణానికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఆమె పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ దేశాభివృద్ధికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా నిలుస్తారని, క్రమశిక్షణ, విలువలు, క్రీడా స్ఫూర్తి వంటి అంశాలను విద్యార్థుల్లో పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.

# కీసర ప్రధాన చౌరస్తాలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్.బాలకృష్ణ రెడ్డీ :
కీసర ప్రధాన చౌరస్తాలో యాదవుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవ కుల పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి జంగయ్య యాదవ్, బొడుసు రమేష్ యాదవ్, మాజీ వార్డ్ మెంబెర్ బొట్టు రమేష్ యాదవ్, కృష్ణ యాదవ్, ముద్దం మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ముద్దం శివ యాదవ్,ఉపేందర్ యాదవ్,సతీష్ యాదవ్,మరియు యాదవ సంగం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram